# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట వార్త

## 180 క్వింటాళ్ల అక్రమ ప్రజాపంపిణీ బియ్యం పట్టివేత

**హుస్నాబాద్, సెప్టెంబరు7, ప్రభాతవార్త** : భీమదేవరపల్లి మండలం ముల్కనూరు నుండ రాజధానిలోని హైదరాబాద్‌కు అక్రమంగా డిసిఎం వ్యాన్‌లో తరలిస్తున్న ప్రజాపంపిణీ పిడిఎస్ బియ్యంను హుస్నాబాద్ పోలీస్‌శాఖ సిఐ ఎర్రల కిరణ్‌కుమార్, ఎస్ఐ సజ్జనపు శ్రీధర్‌లు వలపన్ని పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన నిందిలను ఇరువురిని అదుపులోకి విచారణ నిర్వహిస్తున్నారు.


నిందితుడి నుంచి స్వాధీనం చేస్తున్న బియ్యంతో పోలీసులు

## గణేషుడిని దర్శించుకున్న టిసిసిసి సభ్యులు


గణేషుడిని దర్శించుకుంటున్న నరోత్తం

**జహీరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాత వార్త:** పట్టణంలోని హౌజింగ్‌బోర్డు కాలనీలో రుద్ర సేనా గణేశ, ఆర్యనగర్‌లోని శివాజీ సేనల ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథులను టిపిసిసి సభ్యులు వై నరోత్తం బుధవారం దర్శించుకున్నారు. మండపాల్లో కొలువున్న వినాయకులను నరోత్తం ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ పాండురంగారెడ్డి, జి విజయ్‌కుమార్, జనార్ధన్‌రెడ్డి, శంకర్, శ్రీనివాస్‌గౌడ్, వీరారెడ్డి, వంశీగోద్గే, శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రాజుస్వామి, రాజేశ్వర్, రవి స్వామి, చెంగల్ జైపాల్, ప్రకాశ్, బోయ శివ,అప్సర్ దిల్‌దార్ తదితరులు ఉన్నారు.


విలేఖరులతో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్

## అభ్యర్థులకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వం

### ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ శివరామకృష్ణ

**చౌటకూరు, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** దళిత, గిరిజనుల ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల పట్ల తెలంగాణ ప్రభుత్వం అన్యాయంగా వ్యవహరిస్తోందని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ కోటగాళ్ల శివరామకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని శివంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో శివరామకృష్ణ మాట్లాడుతూ ప్రిలిమ్స్ పరీక్షల్లో నెగిటివ్ మార్కులు పెట్టడమే కాకుండా ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు రిజర్వేషన్‌ల ప్రకారం ప్రత్యేక రాయితీ మార్కులు ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు. బిసి, ఓసిలతో ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులను ఒకే గాటిన కట్టడం రాజ్యాంగ హక్కుల ఉల్లంఘనే అవుతుందన్నారు. 6లక్షల మంది వరకు ఎస్ఐ, కానిస్టేబుల్ పరీక్షలు రాయగా నెగిటివ్ మార్కుల మూలంగా 4లక్షల మంది ఈవెంట్స్ మేయిన్స్‌కు రాలేద ని విచారం వ్యక్తం చేశారు. 80 మార్కులు ఓసిలకు కటాఫ్ పెట్టి 60కి తగ్గించారని, బీసిలకు70 నుంచి 60కి తగ్గించారని, అయితే ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులకు మాత్రం 60మార్కుల వద్ద యదావిధిగా ఉంచారని విచారం వ్యక్తం చేశారు. ఎస్సీ,ఎస్టీలకు 60 మార్కుల నుంచి 40 మార్కుల వరకు తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించాలని, లేకుంటే శాంతియుతంగా ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం చేయాలని సూచించారు. అభ్యర్థులు ఆత్మహత్యలకు పాల్పడవద్దని భరోసా కల్పించారు. కార్యక్రమంలో నాయకులు కాశపగ సంజీవయ్య, ఎమ్మార్పీస్ యువసేన అధ్యక్షులు కే రాజు, ప్రధాన కార్యదర్శి కే బాల్‌రాజు, నాయకులు ఎన్ రాజుఉ,కే కుమార్, జె మధుకర్, జె ప్రవీణ్, జె భాస్కర్, జె పవన్‌కుమార్, పి శ్రీనివాస్, అక్షయ్, కిషన్, లాజర్ తదితరులు పాల్గొన్నారు.

## నవ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయ వృత్తి కీలకం

### ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ఎమ్మెల్సీ రఘోత్తమ్‌రెడ్డి


ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ఎమ్మెల్సీ రఘోత్తమ్‌రెడ్డి

**వెల్దుర్తి, సెప్టెంబర్7 ప్రభాతవార్త:** నవ సమాజ నిర్మాణం ఉపాధ్యాయ వృత్తి ఎంతో కీలకమైందని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ఎమ్మెల్సీ రఘో త్తమ్ రెడ్డిలు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన మాసాయిపేటలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయ దినోత్సవం సంద ర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యాక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ఎమ్మెల్సీ రఘోత్తమ్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా పాఠశాలలోని సరస్వతి విగ్రహం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి పదహారు మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ నవ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయ వృత్తి కీలకమని, కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో నవ సమాజ నిర్మాణం కోసం ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను గుర్తించి వారు ఉన్నత శిఖరాలను అధిరోహించేలా ప్రోత్సహించే బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. ఎమ్మెల్సీ రఘోత్తమ్‌రెడ్డి మాట్లాడుతూ మన ఊరు-మన బడితో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుతున్నాయన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన సాగుతుందన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను త్వరలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, మండల విద్యాధికారి యాదగిరి, తహశీల్దార్ మాలతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, మాసాయిపేట సర్పంచి మధుసూదన్‌రెడ్డి, శివ్వంపేట ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సిద్ధిరాములుగౌడ్‌లతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 12వందల క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత


బియ్యాన్ని తరలిస్తున్న లారీలను సీజ్ చేసిన పోలీసులు

**జహీరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** రేషన్ బియ్యంను అక్రమంగా తరలిస్తున్న లారీలను పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. జహీరాబాద్ సిఐ తోట భూపతి కథనం ప్రకారం... హైద్రాబాద్ నుంచి కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాలకు తరలుతున్న 12వందల క్వింటాళ్ల రేషన్ బియ్యంను స్వాధీనం చేసుకున్నామన్నారు. జహీరాబాద్ సమీపంలోని సత్వార్ చౌరస్తా, కోహీర్ మండలంలోని కవేలి చౌరస్తాల వద్ద బుధవారం ఉదయం కోహినూరు దాబా వద్ద ఆగిఉన్న మూడు లారీలను తనిఖీ చేయడంతో బియ్యం తరలింపుబట్టబయలయిందన్నారు. కోహీర్ మండలం కవేలి చౌరస్తా వద్ద కోహీర్ ఎస్ఐ సురేష్ తన సిబ్బందితో వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో నాలుగు లారీల్లో పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాగట్టు రట్టయిందన్నారు. సివిల్ సప్లై అధికారులతో కలిసి అక్రమంగా తరలిస్తున్న బియ్యం సంచులను దిగ్వాల్‌లోని ఏఎంసీ గోదాంకు తరలించి బియ్యంను అక్రమ రవాణా చేస్తున్న హైద్రాబాద్‌కు చెందిన రహమత్, ఎండి మున్న, లారీ యజమానులు సిరాజ్ పఠాన్, ఎండి షరీఫ్‌లపై కేసు నమోదు చేసినట్లు సిఐ వివరించారు. ఆయా తనఖీల్లో చిరాగ్‌పల్లి, కోహీర్ ఎస్ఐలు కాశీనాథ్, సురేష్, సివిల్ సప్లైఅదికారులు సురేష్‌కుమార్, బసవయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా
# ప్రతి గుంటకు సాగునీరు

### మంత్రి తన్నీరు హరీష్‌రావు

**న ంగునూర్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ప్రతి గుంటకు సాగునీరు అందించ డం జరుగుతుందని..దేశంలో ఎక్కడ లేని విధంగా వ్యవసాయ రంగానికి ఉచితంగా 24 గంటలు విద్యు త్ అందిస్తున్న ఘతన టిఆర్ఎస్ సర్కార్‌కే దక్కు తుందని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. నంగునూర్ మండల పరిధి లోని రాజ్‌గోపాల్‌పేట, సిద్దన్నపేట గ్రామాలలో బుధవారం మంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో అయన పాల్గొని మాట్లాడారు. మండలంలో 1117 మందికి కొత్త పింఛన్లు అందజేయడం జరిగిందన్నారు. మొత్తం మండలంలో 8092 మందికి పింఛన్లు అందించడం జరుగుతుందన్నారు. సిఎం కెసిఆర్ రూ.200 ఉన్న పింఛన్‌ను రూ. 2వేలకు పెంచారని తెలిపారు. ఎండకాలం వస్తే బోరు బావులకు పైసలు పెట్టే వారమని.. కెసిఆర్ అపరభగీరతుని వలే కాళేశ్వరం నీటితో రైతులకు కాల్వల ద్వారా సాగునీరు అందిస్తున్నారని తెలిపారు. కాళేశ్వరం నీటితో గుంట కూడా ఎండిపోకుండా సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. కాళేశ్వరం నీళ్లు వచ్చాయో..లేదో తెలియాలంటే బిజెపి, కాంగ్రెస్ నాయకులను రాజ్‌గోపాల్‌పేట చెరువులో ముంచాలన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో ఎక్కడ కూడా ఉచిత కరెంటు సరఫరా లేదన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

**గంగమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు**

మండల పరిధిలోని రాజ్‌గోపాల్‌పేట గ్రామంలోని గంగమ్మ దేవాలయంలో బుధవారం మంత్రి హరీష్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాజ్‌గోపాల్‌పేట పెద్దచెరువులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వంద శాతం సబ్సిడీపై పంపిణీ చేసిన చేప పిల్లలను చెరువులోకి వదిలారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒకప్పుడు చెరువులో నీరు లేక చేపలు పెంచుకునేందుకు చాలా ఇబ్బందులు పడేవారని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేసుకున్నక తెలంగాణ ప్రాంతంలో ఎక్కడ చూసిన నీరే కనబడుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట గోదావరి జలాలను కాలువల ద్వారా నీరు తీసుకువచ్చి ఇక్కడ ప్రాంతంలోని చెరువులు, కుంటలు నింపడం జరుగుతుందన్నారు. అయా కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్, డిఆర్డీఒ గోపాల్‌రావు, మాజీ ఎంపిపి శ్రీకాంత్‌రెడ్డి, ఎఎంసి చైర్మన్ రాగుల సారయ్య, మాజీ ఎఎంసి చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు కొల రమేష్‌గౌడ్, ఎల్లంకి మహిపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు మల్లయ్య, కొమాండ్ల రామచంద్రారెడ్డి, వేముల వెంకట్‌రెడ్డి, పురేందర్, లింగంగౌడ్, సర్పంచ్ కనకవ్వ, ఎంపిటిసి బెదురు తిరుపతి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి వైద్యుల పనితీరుపై
# వైద్య ఆరోగ్య కమిషనర్ ఆగ్రహం

**నారాయణఖేడ్, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తప్పవని తెలంగాణ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ ఆరోగ్య శాఖ కమిషనర్ డాక్టర్ ఆజయ్‌కుమార్ హెచ్చరించారు. బుధవారం ఆయన సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చేరోగులకు సరైన వైద్య చికిత్సలు అందించాలని డాక్టర్లను సూచించారు. ఓపి రిజిష్టర్లు పరిశీలించగా రోగుల వివరాలు సక్రమంగా నిర్వహించడం లేదని, ఆసుపత్రికి వచ్చిన రోగుల వివరాలు రిజిష్టరులో నమోదు చేయకపోవడంతో ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో ల్యాబ్, ఆపరేషన్, థియేటర్, ఐసీటీసీ సెంటర్ తదితర విభాగాలను పరిశీలించి వైద్య సిబ్బందికి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న బోజన వివరాలను అడిగితెలుసుకున్నారు. అనంతరం రోగులు కమిషనర్‌తో మాట్లాడుతూ ఆసుపత్రిలో సరైన వైద్య చికిత్స అందించడంన లేదని ఇక్కడి డాక్టర్లు,వైద్య సిబ్బంది కూడా సమాయ పాలన పాటించకుండా ఇష్టారితీగా మాట్లాడుతున్నారని రోగులు కమిషనర్ దృష్టికి తెచ్చారు. నారాయణఖేడ్ ప్రాంతంలో ఈ ఒక్కటే పెద్దఆసుపత్రి ఉండటంతో రోగులు ఎక్కువగా వస్తుంటారని రోగులకు సరైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆసపత్రిలో ప్రసవాల గురించి గైనాకాలజీ డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెల ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని డాక్టరును అడిగి తెలుసుకుని వారికి సరైన వైద్య చికిత్సలు అందించాలని సూచించారు. ఆసుపత్రిలోని అన్ని వార్డుల్లో తిరిగి పరిశీలించారు. ఆసుపత్రిలో రోగుల కొరకు మంచినిటి మినరల్ వాటర్ ఏర్పాటు చేయాలని డాక్టరుకు సూచించారు. ఆసుపత్రికి రోగులు ఆయా వైద్య పరీక్షల నిమిత్తం వస్తే వైద్య పరీక్షల నిమిత్తం డబ్బులు అడుగుతున్నారని కమిషనర్ దృష్టికి రోగులు తెచ్చారు.విధుల్లో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన చికిత్సలు సరైన సమయానికి అందించాలని డాక్టర్లకు సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చంచారు. ఈయన వెంట డిసిహెచ్ఎం సంగారెడ్డి, స్థానిక వైద్యులు ఉన్నారు.


ఆసుపత్రిలో రోగులతో మాట్లాడుతున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ డాక్టరు అజయ్‌కుమార్

# జీతం లెక్క.. ఆయిల్ ఫామ్ ఆదాయం

**- రూ.300 కోట్లతో ప్రణాళిక రూపకల్పన**
**- రైతులు సాగులో మార్పు సాధించాలి**
**మంత్రి హరీష్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రం వచ్చాక చాలా మంచి మార్పు వచ్చిందని రైతుల జీవితంలో వెలుగు కోసం తెలంగాణ ప్రభుత్వం అని రకాలుగా కృషి చేస్తుందని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. బుధవారం రెడ్డి ఫంక్షన్‌హాల్, పద్మనాయక కళ్యాణ మండపంలో నియోజకవర్గ పరిధిలోని అయా మండలాల లబ్దిదారులకు నూతన అసరా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అయిల్ ఫామ్ సాగు కోసం రైతులు అసక్తి చూపాలని..ప్రతి నెల జీతం లెక్క అయిల్ ఫామ్ సాగు ద్వారా అదాయం వస్తుందన్నారు. అయిల్‌ఫామ్ సాగు కోసం ప్రభుత్వం రూ. 300 కోట్లతో జిల్లాలో ప్రణాళికలు తయారు చేస్తుందన్నారు. అయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేవన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై ప్రతిపక్షాలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఒక్కరూ గాంధీ భవన్‌లో కూర్చోని మరోకరు కేంద్ర మంత్రి ఒక ఎకరాకు నీరు రాలేదని అబద్దాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గోదావరి నీటి ద్వారా వచ్చిన పంట దిగుబడి సాక్ష్యం కాదా అని ప్రశ్నించారు. గోదావరి నీరు రావడంతో ప్రతిపక్షాలకు భయం పట్టుకుందన్నారు. తెలంగాణ ప్రజలకు కాళేశ్వరం వరంగా కాగా ప్రతిపక్షాలకు మా త్రం శాపంగా ఉందన్నారు. తమ తమ పార్టీల ఉనికి పోతుందని గగ్గోలు పెడుతున్నారని అరోపించారు. పేదల, రైతుల, మహిళల సంక్షేమానికి టిఆర్ఎస్ సర్కారు కృతనిశ్చయంతో పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్, సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, ఎంపిపి శ్రీదేవి, జడ్పీటిసిలు శ్రీహరిగౌడ్, ప్రవళిక, అర్డీఓ అనంతరెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్‌రావు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

## సింగూరు నీరు విడుదల

**పుల్కల్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** మండలంలోని సింగపూరు ప్రాజెక్టులోకి ఎగువ నుంచి వరదనీరు రావడంతో ప్రాజెక్టు అధికారులు బుధవారం సాయం త్రం 6గంటల ప్రాంతంలో గేట్లు ఎత్తి 12వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. సింగూరు నుంచి నీరు విడుదల అయినందున మంజీర పరివాహన ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇరిగేషన్ శాఖ అధికారులు ప్రజలకు సూచించారు. మంజీరా తీరం వైపు వెళ్లకూడదని సూచించారు.


సింగూరు నుంచి విడుదల చేస్తున్న దృశ్యం


పాఠశాల ఆవరణలో శుభ్రం చేస్తున్న చిన్నారులు

## ప్రాథమిక పాఠశాలలో అరకొర వసతులు

### విద్యార్థులతో పనిచేయిస్తున్న ఉపాధ్యాయురాలు

**గజ్వేల్, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త):** ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రాతినిథ్యం వహిస్తున్న గజ్వేల్ పట్టణంలోని జాలిగామ బైపాస్ రోడ్డులో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలు విద్యార్థులతో తరగతి గదిని శుభ్రం చేయించిన సంఘటన బుధవారం సోషల్ మీడియాలో హల్‌చల్ చేసింది. ఈ పాఠశాలలో 1 నుండి 5వ తరగతి వరకు ఉర్దూ, ఇంగ్లీష్ మీడియం విద్యాభాసం కొనసాగుతుంది. ఈ పాఠశాలలో చదివే చిన్నారులతో ప్రతి రోజూ తరగతి గదులను శుభ్రం చేయిస్తున్నట్లు వారి తల్లిదండ్రులు తెలుపుతున్నారు. విద్యార్థులతో తరగతి గదులను శుభ్రం చేయించడం వల్ల సోషల్ మీడియాలో వైరల్ కావడంతో విషయం బయటకు వచ్చింది. రోజూ విద్యార్థులతో తరగతి గదులను శుభ్రం చేయించడం ఎంతవరకు సమంజసమని విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు వాపోతున్నారు. బాల్యంలో విద్యార్థులు ఎలాంటి పనులు చేయకుండా విద్యను నేర్చుకోవాల్సిన సమయంలో ఇలాంటి పనులు చేయించడం ముఖ్యమంత్రి నియోజకవర్గంలో జరగడం బాధాకరం.

**సమస్యలను ఎవరూ పట్టించుకోవడంలేదు**

**ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి**

గజ్వేల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అరకొర వసతులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. పాఠశాలలో గదుల కొరత, మూత్రశాలలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి తెలిపారు. మా పాఠశాలలో 1 నుండి 5వ తరగతి వరకు ఉర్దూ, ఇంగ్లీష్ మీడియం నిర్వహణ జరుగుతుందని, పాఠశాలలో ఎనిమిది మంది ఉపాధ్యాయులు ఉన్నారని, గతంలో కూడా మా సమస్యలపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు రోజుల క్రితం ఎవరో ఆకతాయిలు విద్యార్థులతో పాఠశాల గదులను శుభ్రం చేయాలని ప్రోత్సహించి సోషల్ మీడియాలో ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసి తమకు ఇబ్బందులకు గురిచేస్తున్నా రని తెలి పారు. విద్యార్థులను పాఠశాల గదులను శుభ్రం చేయాలని ఎప్పు డూ చెప్పలేదని ఈ సందర్భంగా తెలిపారు. తమ పాఠశాలలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న డాక్టరేట్ అవార్డు గ్రహీత మల్లారెడ్డి


తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రొండ మల్లారెడ్డి

**శివ్వంపేట, సెప్టెంబర్7 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం నుండి మొదటగా తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉసూర్ నగరంలో డాక్టరేట్ అవార్డు పొందిన అనంతరం తిరుగు ప్రయాణంలో పూడూరు గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు, సామాజిక కార్యకర్త రొండ మల్లారెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా దేవాలయం పాలకవర్గం, సిబ్బంది స్వాగతం పలుకుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనం కల్పించారు. అనంతరం అవార్డు పొందిన రొండ మల్లారెడ్డి మొక్కులు చెల్లించుకున్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించిన అనంతరం రొండ మల్లారెడ్డి మీడియాతో మాట్లాడుతూ తాను తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తిస్తూ తమిళనాడు ప్రభుత్వం డాక్టరేట్ అవార్డు అందజేయడం గర్వంగా భావిస్తున్నానన్నారు. తనను అభినందించిన అభిమానులు, మిత్రులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవారిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన అన్నారు. ఆయన వెంట నాగేశ్వరరావు, సంతోష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## వీరో్క వద్ద సిఐటి ధర్నా

**జిన్నారం, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** మండలంలోని గడ్డిపోతారంలోని వీరో్క పరిశ్రమ వద్ద సిఐటి నాయకులు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటి జిల్లా ఉపాధ్యాక్షులు కే రాజయ్య మాట్లాడుతూ యాజమాన్యం నిర్లక్ష్యం మూలంగానే కార్మికుడు మూడంతస్తులపై నుంచి పడి మృతి చెందాడని ఆరోపించారు. మృతుడి కుటుంబానికి 50లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికుడికి ప్రమాదం జరిగితే ఆసుపత్రికి వెళ్లేందుకు అంబులెన్సు సైతం లేకపోవడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. రక్షణ విషయంలో పరిశ్రమ యాజమాన్యం నిర్లక్షంగా ఉండటం తగదని హెచ్చరించారు. సిఐటియు నాయకులు యాజమాన్యంతో చర్చిస్తుండగా ఓ పాత్రికేయుడు వీడియోలు, ఫోటోలు తీసుకుంటుండగా యాజమాన్యం దురుసుగా ప్రవర్తించడం పట్ల ఆయన తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు నర్సింగ్‌రావు, శేఖర్, శ్రీదర్‌రావు, కృష్ణమూర్తి, చంద్రశేఖర్, నాగేశ్వర్‌రావు, వేణుగోపాల్, ప్రభాకర్‌రావు, న్యూలాండ్ యూనియన్ నాయకులు ఉన్నారు.


వీరో్క పరిశ్రమ వద్ద ధర్నా చేస్తున్న సిఐటి నాయకులు


వెంకటేశ్వర ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## రాహుల్ గాంధీ జోడో యాత్ర విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

**మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్7 ప్రభాతవార్త :** కన్యాకుమారిలో రాహుల్ గాంధీ మొదలు పెడుతున్న భారత్ జోడో యాత్ర విజయవంతం కావాలని మెదక్ పట్టణంలోని వెంకటేశ్వర దేవాలయంలో బుధవారం కాంగ్రెస్‌పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక వైపు బీజేపీ దేశాన్ని ఆర్థికంగా దివాలా తీయిస్తూ, మరో పక్క ప్రజలను మతం, కులం, ప్రాంతం, వర్ణం, వర్గం పేరుతో దేశ ప్రజలను విడగొట్టి విచ్ఛిన్నం చేయాలని చూస్తుందని, ఈ సమయంలో రాహుల్ గాంధీ దేశాన్ని ఐక్యంగా ఉంచాలని, దేశ ప్రజలందరినీ ఒక్క తాటిపైకి తీసుకువచ్చి ప్రపంచంలో భిన్నత్వంలో ఏకత్వం గల ఏకైక దేశంగా భారత దేశాన్ని నిలబెడుతూ ప్రజల్లో ద్వేషాన్ని తొలగించి ప్రేమను పెంచాలనే ఉద్దేశంతో కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 3 వేల పైచిలుకు కిలోమీటర్ల మేర పాదయాత్ర చేపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధికారి ప్రతినిధి మామిళ్ల ఆంజనేయులు, పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, సిరిమల్లె శ్రీనివాస్, మహేందర్‌రెడ్డి, ప్రేమ్ కుమార్, దయాసాగర్, కృష్ణాగౌడ్, సంజీవ్, ఆదిల్ పాషా, ప్రభాకర్, దాస్, శేఖర్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర

**పెద్దశంకరంపేట, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** రాహుల్‌గాంధీ జోడో యాత్రకు మద్దతుగా పెద్దశంకరంపేట మండలంలో గురువారం పాద యాత్ర నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాయిని మధుసూదన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోలపల్లి నుండి మక్త లక్ష్మాపూర్, బూర్గుపల్లి, మూసా పేట మీదుగా దానంపల్ల వరకు ఈ పాదయాత్ర కొనసాగుతుందన్నారు. పాదయాత్రలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ సురేష్‌కుమార్ షెట్కార్, టీపీసీసీ సభ్యులు సంజీవరెడ్డిలు పాల్గొంటారన్నారు. ఈ కార్య క్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## క్రీడా మైదానం పనులు ప్రారంభం


క్రీడామైదానానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభిస్తున్న సాయిలు

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అంబాజిపేటలో సర్పంచ్ సాన సాయిలు బుధవారం క్రీడా మైదానానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. గ్రామాలలోని క్రీడాకారుల ప్రతి భను వెలికి తీయడానికి తెరాస ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా క్రీడా మైదానా లను ఏర్పాటు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మమత, వార్డు సభ్యులు సిద్దిరాంలు, సానలక్ష్మణ్, యాదగిరి, నవీన్‌గౌడ్ పాల్గొన్నారు.

## పాపన్నపేటలో ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**మెదక్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పాపన్నపేట లో బుధవారం గురుపూజోత్సవ కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. మండల విద్యాధికారి నీలకంఠం అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమానికి ఎంపిపి చందనరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. మండలంలోని ఆయా గ్రామాల్లోని పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న 33 మంది ఉత్తమ ఉపాధ్యాయులను శాలువా, పూలమాల లతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ గురుమూర్తిగౌడ్, ఎంపిటిసి సభ్యులు ఆకుల శ్రీనివాస్, ఎంపిడిఓ శ్రీనివాస్, ఏడుపాయల ఆలయ చైర్మన్ బాలాగౌడ్, మార్కెట్ కమిటి చైర్మన్ వెంకట్‌రెడ్డి, నాయ కులు, అధికారులు, ప్రజాప్రతినిధులు గౌస్, రాజిరెడ్డి, మోహన్‌రాజ్, హరిసింగ్, రాజు, బాలమల్లేశం, బాలరాజు, వెంకట్‌రెడ్డి, మాధవరెడ్డి, అంజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నీటీశుద్ధి యంత్రం ప్రారంభం


నీటి శుద్ధి యంత్రాన్ని ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ నాగేంద్ర, సిబ్బంది

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 7,ప్రభాతవార్త:** విద్యార్థుల సౌకర్యార్థం కళాశాలలో నీటిశుద్ధి యంత్రాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నేగేంద్ర తెలిపారు. బుధవారం చిన్నశంకరంపేటలోని కళాశాలలో నీటీశుద్ధి యంత్రాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. కళా శాల సిబ్బంది సొంత డబ్బులతో 20వేల రూపాయలు ఖర్చు చేసి ఏర్పాటు చేయడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు విద్యార్థులను క్రమం తప్పకుండా కళాశాలకు పంపించాలని, తమ వెంట మధ్యాహ్న బోజనంను తెచ్చుకోవాలని అన్నారు. నీటిశుద్ధి యంత్రం ఏర్పాటుకు కృషి చేసిన కళాశాల సిబ్బందికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## హామీలు నెరవేర్చి సభలు నిర్వహించాలి

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 7,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి సభలు నిర్వహించాలని మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు మహిపాల్ అన్నారు. బుధవారం చిన్నశంకరంపేటలో తహసీల్దార్ కార్యాలయం ముందు మోకాళ్లపై నిల్చోని నిరసన వ్యక్తం చేశారు. సిఎం కేసిఆర్ నిజామాబాద్‌లో నిర్వహించిన సభకు వీఆర్ఏలు ఎక్కడ వచ్చి నిలదీస్తారని ముందస్తు అరెస్టులు చేయించారని, ఎన్నికలు అయ్యేవరకు పట్టించుకోరా అని, ఇచ్చిన హామీలను అమలు చేయడం లో ఎందుకు జాప్యం చేస్తున్నారని అయన ప్రశ్నించారు. కార్యక్రమంలో మండల వీఆర్ఏలు పద్మ, లక్ష్మణ్, నర్సింలు, కిష్టయ్య పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

**కొల్చారం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు మండల కేంద్రమైన కొల్చారం గ్రామ శివారులోని మెదక్-హైదరాబాద్ ప్రధాన రహదారి ప్రక్కన సిరామిక్స్ పైపుల ఫ్యాక్టరీ సమీపంలో నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితారెడ్డిలు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.


అంబేద్కర్ విగ్రహఏర్పాటుకు భూమిపూజచేస్తున్న మదన్‌రెడ్డి,సునీతారెడ్డి

# పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**కొల్చారం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి అన్నారు. బుధవారం కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి చౌరస్తాలోని హనుమమ్మ గార్డెన్‌లో కొత్తగా మంజూరైన 906 ఆసరా పెన్షన్ల మంజూరు పత్రాలను, గుర్తింపు కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అలాగే 24 మంది కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. అంతకుముందు కొల్చారం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ పనిముట్ల అద్దెకేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సిఎం కేసీఆర్ పెన్షన్ల పథకాన్ని ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. కరోనాతో ప్రపంచం, దేశం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయినా పేదలకు ఇబ్బంది కలగకూడదన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎప్పుడు పెన్షన్లు ఆపకుండా పంపిణీ చేసేలా ఏర్పాటు చేశారన్నారు. మరింత ఎక్కువ మందికి ఆసరా పెన్షన్ లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశంతో పెన్షన్ వయస్సు 57 సంవత్సరాలకు కుదించినట్టు తెలిపారు. అలాగే ఐకేపీ ఆధ్వర్యంలో ప్రారంభించిన వ్యవసాయ పనిముట్ల కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వీఆర్ఏలు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించేలా కృషి చేయాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితారెడ్డిలకు వినతిపత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంజుల కాశీనాథ్, జెడ్పీటీసీ మేఘమాల సంతోష్‌కుమార్, తహశీల్దార్ చంద్రశేఖర్‌రావు, ఎంపీడీవో ప్రవీణ్, ఏపీఎం సుశీల్వ, ఆర్ఐ శ్రీహరి, ఏపీవో మైపాల్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంతి చంద్రా గౌడ్, వైఎస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, నర్సాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అనసూయ అశోక్‌గౌడ్, కౌడిపల్లి డివిజ్ ఆత్మ కమటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, స్థానిక సర్పంచి కరెంటు ఉమరాజాగౌడ్, ఎంపీటీసీ అరుణ కృష్ణాగౌడ్, టీఆర్ఎస్ నాయకులు రవితేజారెడ్డి, మల్లారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, దేవన్నగారి శేఖర్, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, నర్సాపూర్ ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, రాజాగౌడ్, రామకృష్ణారెడ్డి, బాగారెడ్డి, లక్ష్మీపత్తి, రవీందర్, సంతోష్ కుమార్, ఆయా శాఖల అధికారు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఖైరతాబాద్ వినాయకుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**నర్సాపూర్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి బుధవారం ఖైరతాబాద్‌లో ప్రతిష్టించిన వినాయకుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి ఘనస్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం పంటలు బాగా పండి రైతులు అభివృద్ధి చెందాలని, ప్రజలను సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుడిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు ప్రసాద్, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేశ్ నిమజ్జనోత్సవం


రాయరావు చెరువులో నిమజ్జనానికి తరలించిన గణేశ్ విగ్రహంతో ప్రిన్సిపాల్ అశోక్‌కుమార్ తదితరులు

**నర్సాపూర్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** ఎల్లంకి కళాశాలలో ప్రతిష్టించిన గణేశ్‌ను బుధవారం నిమజ్జనోత్సవ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ అశోకర్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణేశ్‌ను అందంగా అలంకరించిన ట్రాక్టర్లలో ఉంచి నిమజ్జనోత్సవానికి తరలించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అశోక్‌కుమార్‌తో పాటు విద్యార్థులు నృత్యాలు, భజనలు చేస్తూ బాజభజంత్రీల మధ్య వినాయకుడి నిమజ్జనానికి తరలించారు. అనంతరం రాయరావు చెరువులో గణేశుడిని నిమజ్జనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సందీప్, సుబ్రమణ్యం, ఏఎంసి డైరక్టర్ జ్ఞానేశ్వర్, శ్రీకాంత్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**రామాయంపేట, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** లయన్స్‌క్లబ్ జిల్లా 320 ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జిల్లాకు చెందిన ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించినట్లు జిల్లా చైర్మెన్ లక్ష్మణ్ యాదవ్ తెలిపారు. రవీంద్రభారతిలో జరిగిన ఆచార్యదేవోభవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రిటైర్డ్ ఐఎఎస్ అధికారి బి. లక్ష్మీకాంతం మాట్లాడుతూ ఉపాధ్యాయులు దేశ, సమాజ నిర్మాణానికి విద్యార్థులను తీర్చిదిద్దడములో ముఖ్య పాత్రను పోషిస్తారని, ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని అన్నారు. కాగా లయన్స్‌క్లబ్ ఆఫ్ రామాయంపేట వారు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నుకొని పంపిన పొండెండ్ల లావణ్యను ఘనంగా సన్మానించారు. జిల్లాలోని నార్సింగి జిల్లా పరిషత్ పాఠశాలలో గత కొంతకాలంగా పనిచేస్తూ విద్యార్థుల మరియు అందరి మన్ననలు పొందిందన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న ఏరియా లీడర్ లయన్ డాక్టర్ జి. బాబురావు మాట్లాడుతూ లయన్స్ జిల్లా 320-డి నిజామాబాద్, మెదక్, కామారెడ్డి, సంగారెడ్డి, ఆదిలాబాద్, సిద్దిపేట, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలో పనిచేసే 150 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. జిల్లా గవర్నర్ గాందాని శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయలు తల్చుకుంటే విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దగలరని అన్నారు. మాజీ గవర్నర్లు రామకృష్ణారెడ్డి, ఉప గవర్నర్లు లక్ష్మీ, నగేష్‌లు పాల్గొని మాట్లాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో కార్యదర్శి వంగరి కైలాసంలు పాల్గొన్నారు. కాగా సన్మానంపై మాజీ గవర్నర్ డాక్టర్ టి.వి.పి. చారి, జిల్లా చైర్మెన్‌లు డాక్టర్ ఏలేటి రాజశేఖర్‌రెడ్డి, దేమె యాదగిరి, దారం రమేష్, దోమకొండ శ్రీనివాస్, టి. శేషాచారిలు ఉత్తమ ఉపాధ్యాయినిగా ఎంపికైన లావణ్యను అభినందించారు.



ఉపాధ్యాయులకు సన్మానం చేస్తున్న దృశ్యం


చెన్నానాయక్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు తదితరులు

## ఉత్తమ ఉపాధ్యాయుడు చెన్నాకు సన్మానం

**నర్సాపూర్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అచ్చంపేట గ్రామంలోగల ప్రాథమికోన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న చెన్నా నాయక్‌కు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. బుధవారం అచ్చంపేట గ్రామ యూత్ అసోసియేషన్ గ్రామస్తుల అధ్వర్యంలో చెన్నా నాయక్‌కు శాలువాతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రమేశ్‌నాయక్, ఉపాధ్యాయులు సత్యనారాయణచారి, తదితర ఉపాధ్యాయులతో పాటు గ్రామ యువకులు బోడ అంజనేయులు, గ్రామ యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులు

### కౌన్సిలర్ సునీతాబాల్‌రెడ్డి


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న కౌన్సిలర్ సునీతాబాల్‌రెడ్డి తదితరులు

**నర్సాపూర్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని కౌన్సిలర్ సునీతాబాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దమ్మ కాలనీ గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సునీతాబాల్‌రెడ్డి 60 మంది ఉపాధ్యాయులను శాలువాలతో, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సునీతాబాల్‌రెడ్డితో పాటు ఉత్సవ రమిటీ అధ్యక్షులు కృష్ణాగౌడ్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌రావు, ప్రదాన కార్యదర్శి బసప్ప, కోశాదికారి సదానందం, కమిటీ సభ్యులు శేఖర్, పన్నారెడ్డి, కరుణాకర్, ఉపాధ్యాయులు బ్రహ్మాచారి, శివ శంకర్, శివకుమార్, చక్రుసింగ్, బాల్‌రాజు, సామ్యానాయక్, శ్రీజ్యోతి, ప్రసన్నకుమార్, బాస్కర్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గణేష్ మంటపం వద్ద అన్నప్రసాద వితరణ

**హుస్నాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :** పట్టణంలోని సివిరామన్ ఉన్నత ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నెలకొల్పిన గణనాధుని మంటప ం వద్ద పోషకులు బుధవారం అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలలో పోషకులు మహేందర్‌రెడ్డి, మాధవి, లక్ష్మారెడ్డి, పుష్ప, శ్రీప్రణవి, అశోక్‌రెడ్డి నిర్వహించగా పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ కాయిత నారాయణరెడ్డి, పిఇటి శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు. భక్తులు అదిక సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## కొత్త క్రషర్లకు అనుమతులు ఇవ్వొద్దు : శ్రీకాంత్

**జిన్నారం, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** మండలంలోని రాళ్లకత్వ గ్రామ పరిధిలోని క్వారీక్లషర్‌లకు అనుమతులు నిరాకరించాలని రాళ్లకత్వ పంచాయితీ 7వవార్డు సభ్యులు పొట్ట శ్రీకాంత్ డిమాండ్ చేశారు. రాళ్ల కత్వ పరిధిలోని 286సర్వే నంబరులో ఏర్పాటు చేసే క్రషర్‌క్వారీల నిర్మాణంపై నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ సమావేశంలో అనుమతులు ఇవ్వవద్దంటూ రైతులు, ప్రజలు తమ అభిప్రాయాలను వెల్లడించినట్లు ఆయన గుర్తు చేశారు. క్రషర్లు ఏర్పాటు చేస్తే ప్రజలు పాట్లకు గురికావాల్సి వస్తుందని, ప్రజల క్షేమాన్ని దృష్టి లో పెట్టుకుని క్రషర్ల ఏర్పాటుకు అనుతులు ఇవ్వరాదని డిమాండ్ చేశారు.


నినాదాలు చేస్తున్న వార్డు సభ్యుడు పొట్ట శ్రీకాంత్ తదితరులు

# రామాయంపేటలో బిజెపి ఆధ్వర్యంలో నిరసన


రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మెదక్ చౌరస్తాలో నిరసన చేస్తున్న బిజెపి నాయకులు

**రామాయంపేట, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** రైతులకు రుణమాఫీ, 24 గంటల కరెంటు అందించాలని రామాయంపేటలో బిజెపి నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. బుధవారం మెదక్ చౌరస్తాలో ప్లకార్డులు చేతపట్టుకొని రాష్ట్ర ప్రభుత్వానిక వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పి మర్చిపోయారని అన్నారు. రైతులకు పసల్ భీమా అమలు చేయడం లేదని ఆరోపించారు. రైతులకు ఉచిత ఎరువులు ఇస్తామని ఇప్పుడు దాని మాటే లేదని విమర్శించారు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే రైతులను మభ్యపెట్టడానికి ఏదో నమ్మ బలికే మాటలు చెప్పి కాలం వెళ్లదీస్తున్నాడన్నారు. స్వరాష్ట్రంలో రైతుల బాధలు విడిచిపెట్టి ఇతర రాష్ట్రాల రైతు సంఘాల నేతలను ప్రగతి భవన్‌కి పిలిచి సమావేశం ఏర్పాటు చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రైతులకు 24 గంటల కరెంటు ఇవ్వడంలేదని, కానీ దేశమంతా ఇస్తాననడం విడ్డూరంగా ఉందని అన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని, రైతులకు రుణ మాఫీ పైన వెంటనే స్పందించాలని లేకపోతే బిజెపి పక్షాన పెద్దఎత్తున పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు శివరాములు, ప్రధాన కార్యదర్శి దిలీప్ కుమార్, పట్టణ అధ్యక్షుడు శంకర్‌గౌడ్, నవీన్‌గౌడ్, కిసాన్ మోర్చా నాయకుడు సంగయ్య, కోశాదికారి రమేష్, నాయకులు యాదగిరి, శివులా, నర్సింలు, రమేష్, దేవుజా, శంకర్, దయానందరెడ్డి, శేఖర్, ఎల్లం, మల్లారెడ్డి, అవినాష్‌రెడ్డి, జగన్, శ్యాములు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీపీ స్వరూప, జెడ్పీటీసీ రమేష్‌గౌడ్ తదితరులు

## టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి

### -ఎంపిపి స్వరూప నరేందర్‌రెడ్డి, జడ్‌పిటిసి రమేష్‌గౌడ్

**వెల్దుర్తి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** 50 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో జరగని అభివృద్ధి 8 సంవత్సరాల టీఆర్ఎస్ ప్రభుత్వపాలనలో ఎంతో అభివృద్ధి జరిగిందని ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీ మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం వెల్దుర్తిలోని ఎంపీపీ సమావేశ మందిరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు రోడ్డుపై వరినాట్లు వేసి నిరసన తెలపడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో తూప్రాన్ నుండి వెల్దుర్తి రావాలంటే రోడ్డు అధ్వాన్నంగా ఉండేదని, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కృషితో డబుల్ రోడ్డు వేయడం జరిగిందన్నారు. అలాగే వెల్దుర్తి నుండి నర్సాపూర్ వరకు డబుల్ రోడ్డు వేయడం జరిగిందన్నారు. ఈ అభివృద్ధి కాంగ్రెస్ నాయకులకు కనబడటం లేదా అని ప్రశ్నించారు. ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డక టీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. పిల్లికొట్టాల్ నుండి వెల్దుర్తి మీదుగా గమ్మడిదల వరకు డబుల్ రోడ్డు వేయడానికి మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. త్వరలో ఆ రోడ్డు డబుల్ రోడ్డుగా మారుతుందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వాన్ని విమర్శించడం మాని అభివృద్ధి తోడ్పడాలన్నారు.కార్యక్రమంలో సర్పంచులు అశోక్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## యువత ఆధ్యాత్మికంగా ఉండడం అభినందనీయం : ఎస్ఐ

**రామాయంపేట మున్సిపాలిటీ, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** యువత వినాయక నవరాత్రోత్సవాల్లో బాగంగా ఆధ్యాత్మికంగా ఉండడం ఎంతో అభినందనీయమని ఎస్ఐ రాజేష్ అన్నారు. బుధవారం ఉప్పరి బస్తీలో సాయివిఘ్నేశ్వర ఫ్రెండ్స్(ఎస్‌విఎఫ్) ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద అన్నదానం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి ప్రసాదాన్ని స్వీకరించి యువకులతోపాటు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌లు చింతల రాధాభవాని యాదగిరి, బొర్ర అనిల్‌కుమార్, నాయకులు దేవుని రాజు, సరాఫ్ శ్యామ్, కాంగ్రెస్ నాయకులు చౌదరి సుప్రబాత్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జీవాలకు ఉచిత వైద్య శిబిరం

**నిజాంపేట, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెంకటాపూర్(కె) గ్రామంలో బుధవారం మండల పశు వైద్యాధికారి సుధాకర్ దేశ్ ముఖ్ ఆధ్వర్యంలో గొర్రెలకు, మేకలకు ఉచిత వైద్య శిబిరాన్ని డీవీఏ హెచ్‌వో వెంకటయ్య ప్రారంభించారు. అనంతరం గొర్రెల కాపరులకు తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజన్‌లో వచ్చే వ్యాధులు దగ్గు, తుమ్ముడు, నల్లమబ్బు రోగాలు ఉన్నటువంటి గొర్రెలకు, మేకలకు మందులు, టీకాలు ఇవ్వడం జరిగిందని, అదేవిధంగా జీవాలకు పురుమర్ టీకాలు ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గొల్ల కురుమల సంఘం అధ్యక్షులు మల్లేశం, భూమయ్య, సత్తయ్య, గోపాలమినరతలు స్వామి, సంతోష్‌రెడ్డి, బాబు, అలీ పాల్గొన్నారు.

## విజయ్‌కుమార్ కుటుంబానికి బిజెపి నేతల పరామర్శ

**నిజాంపేట, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన జెడ్పీటీసీ పంజా విజయ్‌కుమార్ తండ్రి బాలయ్య ఆదివారం అనారోగ్యంతో మృతి చెందగా, బుధవారం నిజాంపేటలోని వారి స్వగృహంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందు జనార్ధన్‌రెడ్డి జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్‌ను, కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు చంద్రశేఖర్, నాయకులు తీగల శ్రీనివాస్‌గౌడ్, నరేష్, మహంకాళి, కిషన్ నాయక్, శేఖర్, రాజిరెడ్డి, కుమార్, లింగం, స్వామి పాల్గొన్నారు.

## పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించాలి


చిన్నశంకరంపేటలో పౌష్టికాహార వారోత్సవాల ర్యాలీ

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 7,ప్రభాతవార్త:** పిల్లలకు తల్లిదండ్రులు పౌష్టిక ఆహారాన్ని అందించాలని, తద్వారా వారిలో రోగనిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారని అంగన్‌వాడి సూపర్‌వైజర్ శైలజ అన్నారు. బుధవారం చిన్నశంకరంపేటలో పోషకాహార వారోత్సవాల ర్యాలీని నిర్వహించి మాట్లాడారు. గర్భిణీలు, పిల్లలు అంగన్‌వాడి కేంద్రంలో అందించే గుడ్లు, పప్పులను తీసుకోవాలని, పౌష్టికాహారం తీసుకుంటే కలిగే ప్రయోజనాలపై పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు నాగరాణి, నాగమణి, మాలతి, రేణుక, జ్యోతి పాల్గొన్నారు.

## సిఎస్ఐ చర్చ్ ఫాస్టర్ ఎన్నికల్లో రాజ్‌కుమార్ ప్యానల్ విజయం


చర్చ ఫాస్టర్ ఎన్నికల్లో విజయం సాధించిన రాజ్‌కుమార్, నవీన్‌కుమార్

**నర్సాపూర్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** సిఎస్ఐ నర్సాపూర్ చర్చ్ ఫాస్టర్ ఎన్నికల్లో రాజ్‌కుమార్ నవీన్ ప్యానల్ ఘనవిజయం సాధించిందని ఎన్నికల అధికారి స్థానిక సంఘ కాపరి రెవరెండ్ ఎం ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ సిఎస్ఐ చర్చిలో జరిగిన నర్సాపూర్ ఫ్యాస్ట్రట్ కమిటీ మెంబర్స్ ఎన్నికల్లో మొత్తం 159 ఓట్లు ఉండగా 123 ఓట్లు పోలైనట్లు తెలిపారు. ఇందులో రాజ్‌కుమార్, నవీన్‌కుమార్ ప్యానల్‌కు 64 ఓట్లు రాగా ఏసురత్నం, ప్రభాకర్ ఫ్యానల్‌కు 58 ఓట్లు వచ్చాయని తెలిపారు. 6 ఓట్లు అధిక్యంతో రాజ్‌కుమార్, నవీన్ ప్యానల్ ఘన విజయం సాదించిందన్నారు. మిగిలిన పోస్టులను సంఘ సభ్యులు బిషప్ నామినేషన్ ఏకగ్రీవం ద్వార ఎన్నుకోబడ్డారు ఈ కార్యక్రమంలో ఎన్నికల అదికారి స్థానిక సంఘ కాపరి రెవరెండ్ ఎం ప్రభాకర్, రెవరెండ్ జయపాల్, రెవరెండ్ బాలసుందరం, ఇవాంజలీస్ట్ శ్రీనివాస్ గురువులు,సంఘ సభ్యులు పాల్గొన్నారు.ఈ ఎన్నికల అనంతరం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డిని, బిషప్ ను మర్యాధ పూర్వకంగా కలవడం జరిగింది.

## గుండెపోటుతో సబ్‌స్టేషన్ ఆపరేటర్ మృతి

**సిర్గాపూర్, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ నియోజవర్గ పరిధి లోని సిర్గాపూర్ గ్రామానికి చెందిన గైనీ ప్రవీన్(35) బుధవారం ఉదయం పది గంటలకు గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన ర్యాలమడుగు విద్యుత్ ఉప కేంద్రంలో ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. ఆయనకు భార్య జ్యోతి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆయన మృతి చెందడంతో కుటుంబం లో విషాదఛాయలు అలుముకున్నాయి. పెద్దదిక్కు కోల్పోవడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. మండల తెరాసపార్టీ అధ్యక్షులు సంజీవ రావు, ఎస్టీసెల్ అధ్యక్షులు నారాయణ, హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ చైర్మన్ బాబు, ఎస్సీసెల్ అధ్యక్షులు నర్సింలు, సిర్గాపూర్ మండల కోశాదికారి అంబేద్కర్ దళిత సంఘ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్‌డిఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్ శంకర్

## గురుకులాల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం

**మిరుదొడ్డి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** దళిత బహుజన వర్గాల పిల్లలు చదువుతున్న గురుకులాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వివక్ష, నిర్లక్ష్యాన్ని విడనాడాలని సోషల్ డెమోక్రటిక్ ఫోరం(ఎస్‌డిఎఫ్) రాష్ట్ర కో-కన్వీనర్ పి.శంకర్ డిమాండ్ చేశారు. ఇటీవల వైరల్ ఫీవర్‌కు గురైన తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులను కలిసి హస్టల్‌లోని తరగతి గదులను, బాత్ రూంలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ లక్ష 50 వేలకు పైగా అద్దె చెల్లిస్తూ 370 మంది విద్యార్థులను ఇరుకైన రేకుల గదులలో బంధించారన్నారు. బాత్ రూంలకు పై కప్పులులేవని, అపరిశుభ్రంగా ఉన్నాయన్నారు.పిల్లలకు నేటికీ నోట్ బుక్స్, దుస్తులు, బెడ్ షీట్లు, టవల్స్ పంపిణీ చేయకపోవడం సిగ్గుచేటన్నారు. 24 మంది ఉపాధ్యాయులకు ఇద్దరే రెగ్యులర్ టీచర్లు ఉన్నారని మిగతా వారంతా పార్టటైమ్ వాళ్లతో చదువులు చెప్పిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ భవనానికి శంకుస్థాపన చేసి అరేళ్లు దాటినా పునాది రాయి వేయలేదన్నారు. గురుకులాలో నాణ్యమైన విద్య, మెరుగైన సదుపాయాలు కల్పిస్తున్నట్లు ప్రభుత్వం చెబుతున్నా అచరణలో కనిపించడం లేదన్నారు. అనంతరం 46 రోజులుగా ఎంపిడిఓ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న విఆర్ఎలకు సంఘీభావం ప్రకటించారు. వెంటనే వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో డిబిఎఫ్ నాయకులు భీమ్‌శేఖర్, బాబు తదితరులు ఉన్నారు.

### వినాయకునికి పూజలు నిర్వహించిన మున్సిపల్ మాజీ చైర్మన్ దంపతులు



వినాయకునికి పూజలు నిర్వహిస్తున్న గాడిపల్లి భాస్కర్ దంపతులు

**గజ్వేల్, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త):** పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద బుధవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ దంపతులు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గాడిపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో వారు పాల్గొని అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు తలకొక్కుల దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి మురళి, సంఘం నాయకులు గుండు లక్ష్మణ్, రాజారాం, మల్లేశం, కేసీఆర్ యువసేన అధ్యక్షుడు గాడిపల్లి అనూఫ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**మార్కెట్ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో అన్నదానం**

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదాన కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సిబ్బంది, కూరగాయల వ్యాపారులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఆర్ రోడ్డు సర్వేను అడ్డుకున్న పీర్లపల్లి రైతులు



సర్వేకు వచ్చిన అధికారులను అడ్డుకుంటున్న పీర్లపల్లి రైతులు

**జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పీర్లపల్లి గ్రామ శివారు నుండి ట్రిపుల్ ఆర్ రింగ్ రోడ్డు, జంక్షన్ ఏర్పాటులో భాగంగా బుధవారం భూసర్వే చేపట్టడానికి వచ్చిన అధికారులను రైతులు అడ్డుకున్నారు. ట్రిపుల్ ఆర్ రోడ్డులో భూములు కోల్పోతున్న తమకు నష్టపరిహారంతోపాటు సరైన న్యాయం జరిగిన తర్వాతే భూసర్వే నిర్వహించాలని రైతులు డిమాండ్ చేశారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేద కుటుంబాలకు 50 ఏళ్ల క్రితం 150 మంది రైతులకు 1991 సర్వే నెంబర్ లో ఉన్న 106 ఎకరాల భూమిని పంపిణీ చేశారని, నాటినుండి ఆ భూమిలో వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నామని, ఐదేళ్ల క్రితం కంపెనీ కోసం ప్రభుత్వం భూమిని తీసుకుంటామని అప్పటి జిల్లా కలెక్టర్ సర్వే చేయించినట్లు రైతులు తెలిపారు. ప్రస్తుతం ట్రిపుల్ ఆర్ పేరుతో 120 ఎకరాలకు పైగా భూమిని అన్యాయంగా తీసుకోవాలని చూస్తున్నారని, నష్టపరిహారం అందించేవరకు సర్వే చేయవద్దని సర్వేకు వచ్చిన అధికారు లను అడ్డుకున్నారు. కార్యక్రమంలో భూమిని కోల్పోతున్న రైతులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి అండగా యూత్ కాంగ్రెస్

**వర్గల్, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త):** కార్యకర్తల కుటుంబాలకు యూత్ కాంగ్రెస్ అండగా ఉంటుందని వర్గల్ మండల అధ్యక్షుడు అనిల్‌రెడ్డి పేర్కొన్నారు. శాఖారం గ్రామంలో ఐదురోజుల క్రితం మరణించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు నీరుడి రాములు కుటుంబాన్ని బుధవారం పరామర్శించి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు మహబూబ్, ప్రసాద్, సాయికుమార్, పిట్ల వెంకటేష్, పిట్ల కృష్ణ, నితిన్‌రెడ్డి, యాదగిరి, రాజు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ కార్యకర్తలకే డబుల్ బెడ్‌రూం ఇళ్లు

**-బిజెపి మండల అధ్యక్షుడు పల్లె రమేష్‌యాదవ్**

**ములుగు, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త):** డబుల్ బెడ్‌రూం ఇళ్లను పేదలకు ఇవ్వకుండా ఇండ్లుఉన్న టిఆర్ఎస్ కార్యకర్తలకే ఇచ్చారంటూ బిజెపి మండల అధ్యక్షుడు పల్లె రమేష్‌యాదవ్ అన్నారు.అచ్చాయిపల్లి గ్రామంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల లబ్దిదారుల ఎంపిక విషయంలో జరిగిన అవకతవకలను నిరసిస్తూ బుధవారం గ్రామంలో ఇల్లులేని నిరుపేదలతో కలిసి బిజెపి నాయకులు నిరసన దీక్షలో భాగంగా వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు చెందాల్సిన ఇండ్లను వారికి ఇవ్వకుండా ఇండ్లు ఉన్న తెరాస కార్యకర్తలకే ఇచ్చారంటూ మండిపడ్డారు. వెంటనే అర్హులైన నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించి ఆదుకునే వరకు మా ఉద్యమం ఆగదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ ఐటి సెల్ విభాగం కన్వీనర్ వెంకటరమణ, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నలగామ శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి అన్నెబోయిన యాదగిరి, బిజెవైఎం ములుగు మండల వైస్ ప్రెసిడెంట్ తీగుళ్ళ సాయికిరణ్, అరుణ్‌రెడ్డిలు పాల్గొన్నారు.



గ్రామస్తులతో వంటావార్పులో పాల్గొన్న బిజెపి నాయకులు

# ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ తపన

### మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రతి పేదింటి అడపిల్ల పెళ్లికి టిఆర్ఎస్ సర్కారు లక్షా 116 ఆర్థిక సహాయం అందిస్తుందని ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం 137 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికీ లక్షా 116 చొప్పున కళ్యాణలక్ష్మీ, షాదీమూబారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేసి మాట్లాడారు. ఒకవైపు సంక్షేమం.. మరోవైపు అభివృద్ధితో సిద్దిపేటను అదర్శంగా తీర్చిదిద్దుకోవడం జరుగుతుందన్నారు. కరోనా నేపథ్యంలో ప్రభుత్వం ప్రతిఒక్కరికీ ఉచితంగా 10కిలోల బియ్యం అందిస్తుందన్నారు. ప్రజలు అరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ తపన అన్నారు. ప్లాస్టిక్ వినియోగించి క్యాన్సర్‌లాంటి వ్యాధుల బారిన పడొద్దన్నారు. ప్రతి ఒక్కరూ అరగంటపాటు యోగా లేదా వాకింగ్ చేస్తే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**బాధిత కుటుంబాలను మంత్రి పరామర్శ**

సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని బక్రిచెప్యాల గ్రామ సర్పంచ్ శ్యామ్‌సుందర్‌రెడ్డి తాత పురమాండ్ల ముత్యంరెడ్డి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబీకులను మంత్రి హరీష్‌రావు పరామర్శించారు. అలాగే అదే గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు నర్సింహారెడ్డి ఇటీవల మందపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాలకు గురై చికిత్స పొందుతూ మృతి చెందడంతో బాధిత కుటుంబీకులను పరామర్శించారు. అలాగే మున్సిపల్ కౌన్సిలర్ వజీర్ తల్లి నూర్జహాన్ బేగం అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు దీంతో బాధితులను మంత్రి పరామర్శించారు. ఆయనవెంట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, సుడా డైరెక్టర్ మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్ కలకుంట్ల మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.



చెక్కులు అందిస్తున్న మంత్రి హరీష్‌రావు

## గణపతి ఉత్సవాల్లో పాల్గొన్న నేతలు

**మర్కుక్, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని దామరకుంట గ్రామంలో యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథున్ని మర్కుక్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మేకల కనకయ్యముదిరాజ్, స్థానిక సర్పంచ్ గాయత్రిబాల్‌నర్సయ్య, ఎంపిటిసి కృష్ణయాదవ్, ఉపసర్పంచ్ ఆంజనేయులులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ మండప నిర్వాహకులు హాజరైన అతిథులను శాలువాలతో సత్కరించారు. అనంతరం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ పత్తి బాబు, యువజన సంఘం నాయకులు సంజయ్‌కుమార్, అజయ్‌కుమార్, ప్రసాద్ పాల్గొన్నారు.

**చేబర్తిలో గణనాథుని సేవలో నాయకులు**

మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో ఏర్పాటుచేసిన గణనాథుని పూజా కార్యక్రమంలో ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, గజ్వేల్ కౌన్సిలర్ సభ్యుడు గోపాల్‌రెడ్డి, మర్కుక్ సర్పంచ్ భాస్కర్ పలువురు హాజరై గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వంటిమామిడి డైరెక్టర్ రాందాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని అతిథులు ప్రారంభించారు. ఈ సందర్భంగా హాజరైన వారందరికీ రాందాస్‌గౌడ్ శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో గంగిశెట్టి రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రవీణ్, పిఏసిఎస్ డైరెక్టర్ రాములుగౌడ్, నాయకులు రమేష్, యువజన నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయునికి గోదావరి పురస్కారం



ఉపాధ్యాయుడు కొత్తపల్లి మహేందర్‌ను సన్మానిస్తున్న గోదావరి అర్బన్ బ్యాంక్ మేనేజర్ రాజానందం

**హుస్నాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :** పాఠశాలలో విద్య విషయంలో అకుంఠిత దీక్షతో విధులు నిర్వహస్తూనే సామాజిక బాధ్యతతో పయనిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు కొత్తపల్లి మహేందర్‌ను సేవలను గుర్తించిన గోదావరి అర్బన్‌బ్యాంక్ హుస్నాబాద్‌శాఖ మహేందర్‌ను ఘనంగా సత్కరించారు. 1997 లో ఉపాధ్యాయ వృత్తిని చేపట్టిన మహేందర్ ఉమ్మడి కరీంనగర్ జల్లాలోని మల్హర్ మండలం రావులపల్లిలో పనిచేసి అనంతరం చిగిరుమామిడి మండలం నవాబుపేటతో పాటు పాఠశాల విద్య విషయంలో అక్కడి గ్రామ ప్రజలతో మమేకమై వారిని చైతన్యంచేసి ప్రాథమికస్థాయి పాఠశాలను ఉన్నత పాఠశాలగా గుర్తింపు పొందేలా సహకరించడం హుస్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామ పాఠశాలలో ఎంపిపి సహకారంతో భోజనంప్లేట్లతో పాటు యూనిఫాం,టై,బెల్ట్‌లను అందించేలా కృషి చేసిన తీరును గుర్తించిన అప్పటి జిల్లా కలెక్టర్ మహేందర్‌ను ఉత్తమపాధ్యాయునిగా సన్మానించు.అనంతరం హుస్నాబాద్ మండలంలోని మహ్మదాపూర్ పాఠశాలలో స్కూల్‌అసిస్టెంట్ గణిత ఉపాధ్యాయునిగా విద్యార్థులను తీర్చదిద్దుతూ చిన్నారుల మేధాసంపత్తిని పెంపొదిస్తూ వారు పేరు తెచ్చుకునేలా మంచ ఫలతాలు వచ్చేలా తీర్చిదిద్దారు.ఇదే కాకుండా తన వేతన డబ్బులతో చిన్నారులకు డెస్క్ బల్లలు అందించి నీటిసిసాలను పంపణీ చేశారు.ఇది గమనించిన హుస్నాబాద్ గోదావరిబ్యాంక్ మేనేజర్ బస్వపాత్రుని రాజానందం తన సిబ్బందితో కలిసి బ్యాంక్ శాఖలో మహేందర్‌ను ఘనంగా సత్కరించారు.

## ఉత్తమ ఉపాధ్యాయులు వెంకటేశంకు సన్మానం

జోగిపేట,సెప్టెంబర్07,ప్రభాతవార్త: రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగి ఎన్నికైన జోగిపేటకు చెందిన ఆకుల వెంకటేశంను మిత్ర ఆసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. వాసవి కళ్యాణమండపంలో ఆయనను శాలువా, పూలదండలతో సన్మానించారు. సంగారెడ్డి తార డిగ్రీ కళావాలో అర్థశాస్త్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్న జోగిపేట నివాసి ఆకుల వెంకటేశంకు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు రావటం చాలా సంతోషకరమని మిత్ర అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనకు జ్ఞాపికను అందచేశారు. ఈ కార్యక్రమంలో మిత్ర అసోసియేషన్ సభ్యులు హెచ్.రామాగౌడ్, అల్లె మహవీర్, గజ్వాడ రాజు గుప్త, సార శ్రీధర్, ప్రభాకర్, ముత్యాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



వెంకటేశంను సన్మానిస్తున్న మిత్రబృందం



మహిళ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న కౌన్సిలర్ శోభరఘురాం

## గురువులే సమాజానికి మార్గదర్శకులు

**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** గురువులే సమాజానికి మార్గదర్శకులని కౌన్సిలర్ కాటం శోభరఘురాం, రాష్ట్ర నర్సింగ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు పాల సాయిరాంలు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని గణేష్ నగర్‌లోని సిరి అపార్ట్ మెంట్,42వ వార్డు కౌన్సిలర్ కాటం శోభరఘురాం అధ్వర్యంలో మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటీ బాల బాలికలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతగానో ఉంటుందన్నారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి ఎంతో గౌరవం ఉందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సాయన్నగారి సుందర్, సద్ది నాగరాజు, సాయిఈశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

**వర్గల్, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న అమరవాది రాజశేఖరశర్మ రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొందిన సందర్భంగా బుధవారం పాఠశాలలో రాజశేఖరశర్మను జెడ్‌పిటిసి బాలమల్లు యాదవ్, ఎంపిపి లతరమేష్‌గౌడ్ శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులను ఆకర్షించే విధంగా విద్యాబోధన చేయాలని, ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు విద్యార్థుల ఎదుగుదలకు కృషి చేస్తారని తెలిపారు. రాజశేఖరశర్మ విద్యార్థులకు బోధించే విధానం చాలా బాగుందని, ఆయన చేసిన సేవలే రాష్ట్ర స్థాయి అవార్డును అందించగలిగాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**నాగల్‌గిద్ద, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** మండలంలోని కరస్‌గుత్తి గ్రామంలో బుధవారం పోలీసులు విద్యార్థులకు సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన సమావేశానికి ఏఎస్ఐ సదానందం హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు ఇంటర్నెట్ ఓటిపి నంబర్లు ఇతరులకు చెప్పకూడదన్నారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930టోల్ ఫ్రీనంబరుకు సమాచారం అందించాలన్నారు. సైబర్‌నేరాలపై తమ స్నేహితులకు, బంధువులకు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సంజీవరెడ్డి, ప్రధానోపాధ్యాయులు రవీంద్రారావు గురుస్వామి,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదలకు ఉచితంగా వైద్య పరీక్షలు

**అమీన్‌పూర్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కృష్ణారెడ్డిపేట గ్రామ పంచాయతీ పరిధిలోని సాయిదీప మల్టీ స్పెషాలిటి హస్పటల్ వారు నిర్వహించిన ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచ్ ఏర్పుల కృష్ణ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణ మాట్లాడుతూ గ్రామాల్లో పేద ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ఈ యొక్క సాయిదీప మల్టీ స్పెషాలిటి హస్పటల్ వారు మా గ్రామంలో శిబిరం నిర్వహించడం వల్ల పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు హస్పటల్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. అనంతరం పలువురు డాక్టర్లు సర్పంచ్ కృష్ణతో పాటు గ్రామ పెద్దలను శాలువాలతో సన్మానించారు. అనంతరం గ్రామంలోని ప్రజలు పెద్ద ఎత్తున ఆరోగ్య శిబిరంలో పాల్గొని పలు పరీక్షలు నిర్వహించుకున్నారు. ఉచిత ఆరోగ్య శిబిరంలో సాయిదీప మల్టీ స్పెషాలిటి హస్పటల్ డాక్టర్లు, సిబ్బంది, కృష్ణారెడ్డిపేట గ్రామ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన మున్సిపల్ చైర్మన్

**అమీన్‌పూర్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులను బుధవారం మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఘనంగా సన్మానించారు. మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వనతుల కల్పనకు మన ఊరు బన బడి ద్వారా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహగౌడ్, వార్డుల కౌన్సిలర్లు, పార్టీ అధ్యక్షులు బాల్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# దేశానికే ఆదర్శం రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు

### మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి

**జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త):** దేశంలో ఎక్కడా లేనివిధంగా 57 సంవత్సరాలకే ఆసరా పథకం కింద రూ.2016 పెన్షన్ అందించి దేశానికే ఆదర్శంగా సిఎం కెసిఆర్ నిలుస్తున్నారని మెదక్ పార్లమెంట్ సభ్యుడు కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎస్‌వి ఫంక్షన్‌హాల్‌లో ఆయన లబ్దిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో 5689 మందికి పెన్షన్లు ఉండగా కొత్తగా వచ్చిన పెన్షన్లను కలుపుకొని 67 54 మంది లబ్దిదారులకు పెన్షన్ అందనున్నట్లు తెలిపారు. ఇది సిఎం కెసిఆర్ వల్లే సాధ్యమైందన్నారు. ఇవే కాకుండా కల్యాణలక్ష్మి, షాదిముబారక్, రైతుబీమా, రైతుబంధులాంటి అనేక సంక్షేమ పథకాలతో పేదలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,గజ్వేల్ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఎంపిపి బాలేషంగౌడ్, గడా అధికారి ముత్యంరెడ్డి, ఆర్వోఓ విజయేందర్ రెడ్డి, జెడ్‌పిటిసి సుధాకర్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రాచర్ల నరేష్, జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు కారింగుల కిరణ్‌గౌడ్, మండల ఫోరం అధ్యక్షుడు కావ్యదర్గయ్య, ఎంపిటిసి కొత్త కవితశ్రీనివాస్‌రెడ్డి, తెరాస మండల పార్టీ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, స్థానిక సర్పంచ్ లక్ష్మి శ్రీనివాస్‌రెడ్డి, గజ్వేల్ ఏఎంసి వైస్ చైర్మన్ రాచ మల్ల ఉపేందర్‌రెడ్డి, కొండపోచమ్మ ఆలయ చైర్మన్ జంబుల శ్రీనివాస్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, రైతుబంధు మండల కో-ఆర్డినేటర్ బట్టు సుధాకర్‌రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్‌ఎక్బాల్, ఎంపిడిఓ శ్రీనివాస్‌వర్మ, నాచారం ఆలయ డైరెక్టర్ బుద్ద నాగరాజు, కొండపోచమ్మ ఆలయ డైరెక్టర్ దాచారం కనకయ్య, వివిధగ్రామాల సర్పంచ్‌లు లింగాల బిక్షపతిముదిరాజ్, మంజుల రమేష్, మొగిలి లక్ష్మిచంద్రశేఖర్‌రెడ్డి, రాజేశ్వరిరవి, దుబ్బాక కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి




భరత్ జోడో యాత్ర పోస్టర్‌ను విడుదల చేస్తున్న సూర్యచంద్రవర్మ

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు గుణపాఠం తప్పదు

**డిసిసి ఒబిసి సెల్ చైర్మన్ సూర్యచంద్రవర్మ**

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో టిఆర్ఎస్ సర్కారు ప్రజలను కులాల వారీగా విభజించి..దేశంలో బిజెపి సర్కారు మత ప్రాతిపదికన విభజించి పాలన సాగిస్తున్నాయని డిసిసి ఒబిసి సెల్ చైర్మన్ డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ అన్నారు. జిల్లా కేంద్రంలో బుధవారం డిసిసి ఒబిసి సెల్ కార్యాలయంలో జిల్లా ఒబిసి నాయకులతో కలిసి భరత్ జోడో యాత్ర పోస్టర్‌ను అవిష్కరించి మాట్లాడారు. దేశంలోని బిజెపి సర్కారు చీటికి మాటికి పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతో పాటు నిత్యావసరవస్తువుల ధరలను పెంచి నిరుపేదలకు తీరని అన్యాయం చేస్తుందన్నారు.అలాగే ఎరువుల ధరలను సైతం పెంచి రైతులకు అన్యాయం చేస్తున్న ఘనత పాలిత ప్రభుత్వాలకే దక్కుతుందన్నారు. భారతదేశాన్ని ఏకం చేసి బిజెపి, టిఆర్ఎస్ భయంకరమైన పాల నుంచి ప్రజలను రక్షించడానికి కేరళలో రాహుల్‌గాంధీ భారత జోడో యాత్రను ప్రారంభించారని తెలిపారు. 150 రోజుల పాటు 3500 కిలోమీటర్ల యాత్రలో సిద్దిపేట జిల్లా నుంచి యువకులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. రాహుల్‌గాంధీ నాయకత్వంలో దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి తీరుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జంగోని శ్రీనివాస్‌గౌడ్, మున్నా, దిలీప్, చిరంజీవి, బాల్‌రాజు, మల్లేశం, ప్రసాద్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కు అందజేత

**రాయపోల్, సెప్టెంబర్ 7ప్రభాతవార్త :** మండల పరిధిలోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన గంగిరెడ్డి రవి అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకొని సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా రూ. 49 వేల మంజూరయ్యాయి. దుబ్బాక ఎమ్మెల్యే మాదవనేని రఘునందన్‌రావు ఆదేశాల మేరకు బుధవారం బిజెపి నాయకులు రాజాగౌడ్ వారికి చెక్కును అందజేసారు. సిఎం సహాయనిధి నిధుల మంజూరుకు సహకారించిన ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు మహేష్, శేఖర్, ఎల్లం, సత్తమ్మ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు

## మిత్రుడికి ఆర్థిక చేయూత

**కోహెడ, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** నెలరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తీగలకుంటపల్లి గ్రామానికి చెందిన బస్వారాజ్ సతీష్ కుటుంబానికి 2000-21 బ్యాచ్ మిత్రులు కూతురు పేరు మీద రూ.50 వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి పత్రాలను అందజేశారు. అనంతరం 25 కిలోల బియ్యం, నిత్యావసరవస్తువులను అందించారు.కార్యక్రమంలో నిమ్మనగొట్టు శ్రీనివాస్, గాజుల రవీందర్, బండ జగన్, వేల్పుల శంకర్,చల్ల శ్రీనివాస్ రెడ్డి, శ్రవణపల్లి వెంకటేశం, చేపూరి రమేష్, బోడిగే బాలరాజు, వేల్పుల మహేష్‌బాబు, ఎస్ఎస్‌సి మిత్ర బృందం సభ్యులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా టిఆర్ఎస్ పార్టీ

**-ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**



భవానందపూర్ రూ.2 లక్షల బీమా చెక్కు అందజేస్తున్న ప్రతాప్‌రెడ్డి

**మర్కుక్, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త):** ఆపదలో ఉన్న ప్రతి కార్యకర్తకు టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని భవానందపూర్ గ్రామానికి చెందిన చిట్టమైన రమేష్ కొద్ది నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. మృతుడు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తగా పనిచేసి సభ్యత్వం ఉన్నందున ప్రమాదబీమా రూ.2 లక్షలు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా బుధవారం మృతుని కుటుంబానికి ప్రమాదబీమా రూ.2 లక్షల చెక్కును ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్ణాకర్‌రెడ్డి, ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రంల చేతులమీదుగా రమేష్ కుటుంబసభ్యులకు చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నాగరాజుముదిరాజ్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, వంటిమామిడి ఏఎంసి డైరెక్టర్ రాందాస్‌గౌడ్, నాయకులు నర్సింలు, మహేష్, సంతోష్, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### కొనసాగుతున్న వినాయక నవరాత్రోత్సవాలు

**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని భారత్ నగర్ 23వ వార్డులోని శివాలయం గుడి సమీపంలో శక్తిసేన అసోసియేషన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద నవరాత్రోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ప్రతి నిత్యం ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహిస్తుండడంతో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. అనంతరం రాత్రి వేళాలల్లో భక్తులు భజన కార్యక్రమాలు చేపడుతున్నారు. నవరాత్రోత్సవాలలో భాగంగా బుధవారం వినాయక మండపం వద్ద టిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు ఇర్షద్ హుస్సేన్ అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో 23వ వార్డు ప్రజలు, దొడ్డు లచ్చయ్య పిల్లి శ్రీనివాస్, అకుల స్వరూప్, కళ శ్రీనివాస్,ఎం.డి. సల్మాన్, వెంకటరమణ, మంతూరి శేఖర్, చారి(మెకానిక్), వడ్డెపల్లి సూర్యనారాయణ, అశోక్, మణి, చింత శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోటుపుస్తకాల పంపిణీ

**ములుగు, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని నర్సాపూర్ తునికిబొల్లారం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సౌజన్యంతో సుమారు 300 మంది విద్యార్థులకు బ్యాగులు, నోటుపుస్తకాలను రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ అధ్యక్షుడు బాపురెడ్డి, తునికిబొల్లారం సర్పంచ్ పావనిజగదీశ్వర్‌రెడ్డి, ములుగు మండల పిఏసిఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేష్‌గౌడ్, వైస్ ఎంపిపి దేవేందర్‌రెడ్డిలు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సేవా దృక్పథంతో ఆలోచించి బ్యాగులు, నోటుపుస్తకాలు అందజేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేందర్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, రాజేందర్‌రెడ్డి, స్వామి, గోపాల్‌రెడ్డి, రమేష్, చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు పాడి గేదె మృతి

**కోహెడ, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తంగళ్లపల్లి గ్రామానికి చెందిన రైతు మంతపురి యాదవ్‌గౌడ్‌కు చెందిన గేదె బుధవారం కురిసిన వర్షంతో పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న రైతు యాదగిరి తీవ్ర మనోవేదనకు గురయ్యారు. గేదె మృతిచెందడంతో రూ.80వేల అస్థినష్టం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ పాము నాగేశ్వర్‌శ్రీకాంత్ రైతు యాదగిరిని పరామర్శించారు. ప్రభుత్వం నుంచి అర్థిక సహాయం అందించేందుకు సహకరిస్తానని భరోసా ఇచ్చారు.



పిడుగుపాటుతో గేద మృతి



మండల పూజ దివస అభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

## ఘనంగా మండల పూజ దివస అభిషేకం

**సదాశివపేట, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ సంగమేశ్వరాలయంలో శ్రావణ మాసం ప్రారంభం నుండి బుధవారం వరకు 41వ రోజులు మండల వివస అభిషేక కార్యక్రమం సమాప్తం సందర్భంగా మాధవానంద సరస్వతిస్వామి వారి ఆశీస్సులతో పార్వతి సహిత సంగమేశ్వరస్వామి వారికి శ్రీ మదుగుల సరోత్తమ శర్మ అధ్వర్యంలో మమాన్యాసక పూర్వక అభిషేకము, బిల్వ అష్టోత్తరం, శివసహస్ర నామావళి, పార్వతి పరమేశ్వరుల కల్యాణము కమనీయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మోహన్‌రావు, సరోత్తమశర్మ, శంకర్‌రావు, నారాయణరావు, పూర్ణచందర్, మారెపల్లి చిన్న, మల్లేశం, సుధాకర్, ప్రభు, పరమేశ్వర్, గోవర్ధన్‌రావు, ఒడెల సంగమేశ్వర్, శ్రీధర్, రామకృష్ణ, సుబ్రమణేశ్వరరావు, మణికంఠం పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి : ఎమ్మెల్యే

**మనూర్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :** టిఆర్ఎస్ హయాంలోనే రాష్ట్రంలోని ప్రతి గ్రామం అభివృద్ధి వైపు దూసుకుపోతోందని ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. బుధవారం మండల కేంద్రమైన మనూర్‌తో పాటు మండలంలోని మైకోడ్, బెల్లాపూర్, బాదర గామ, పుల్‌కుర్తి, దోసపల్లి, దవ్వూర్ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టడంతో పాటు ఆసరా పెన్షన్ మంజూరు పత్రాలను, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్దిదారులకు పంపిణి చేశారు. ఎంపిపి అధ్యక్షులు కొంగరి జయశ్రీ మోహన్‌రెడ్డి, ఎంపిడిఓ షాజీరుద్దీన్, తహసీల్దార్ మురళీధర్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు విఠల్‌రావు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, సర్పంచులు శివాజీరావుపాటిల్, అనిత సుధాకర్, విఠల్‌రెడ్డి, కవిత వినోద్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఫ్రీజర్ దాతలకు ఘన సన్మానం

**చౌటకూరు, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** మండలంలోని చక్రియాల్ పంచాయితీకి ఫ్రీజర్‌ను అందచేసిన దాతలను బుధవారం పంచాయితీ సర్పంచ్ బక్కారెడ్డి కిష్టారెడ్డి, ఎంపిడిఓ మధులతలు ఘనంగా సన్మానించారు. హైద్రాబాద్‌కు చెందిన విశాల అగర్వాల్, నితిన్ గుప్త, రోషిణి అగర్వాలు చక్రియాల్ గ్రామ శివారులో వ్యవసాయ భూమిని కొనుగోలు చేశారు. గ్రామానికి చెందిన వ్యక్తులు ఎవరైనా మృతి చెందితే అంతక్రియలకు ఆలస్యమైన సందర్బాల్లో శవం కుళ్లిపోకుండా ఉండేందుకు దాతలు ఫ్రీజర్‌ను అందచేశారు. దాతల బంధువు జ్ఞాపకార్థం 50వేల విలువ గల ఫ్రీజర్‌ను అందచేయడం ఆనందంగా ఉందని గ్రామ సర్పంచ్ బక్కారెడ్డి కిష్టారెడ్డి అన్నారు. ఉమ్మడి పుల్కల్ మండలంలో 34 గ్రామ పంచాయితీలకు గాను చక్రియాల్ పంచాయితీలో ఫ్రీజర్ ఉండటం ఆనందంగా ఉందని, పంచాయితీకి వైకుంఠ రథాన్ని అందించాలని దాతలకు సర్పంచ్, ఎంపిడిఓలు వినతి చేయగా దాతలు సానుకూలంగా స్పందించినట్లు వారు పేర్కొన్నారు.

## ఘనంగా శ్రావణ మాసం వ్రత పూజలు

**సదాశివపేట, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** పట్టణంలోని బసవేశ్వరాలయంలో శ్రావణ మాసం ముగింపు సందర్భంగా బుధవారం ఉమామహేశ్వర వ్రత పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు ముద్ద నాగరాథ్, ప్రధాన కార్యదర్శి గంధిగరాజు, ఉపాధ్యక్షులు బీరువెల్లి సిద్దుశ్వర, సిందిర్కేరి వినోద్, బిక్కనూరి సురేష్ సింధుల్ రవి, దేశెట్టి శేఖర్, కార్యక్రమంలో సమాజం దంపతులు, మహిళా మూర్తులు పాల్గొని గణనాథునికి పూజలు నిర్వహించిన భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



చంద్రమౌళి అవార్డును బహూకరిస్తున్న దృశ్యం

**మునిపల్లి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మది నోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం జరిపే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జరిపే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 2022వ సంవత్సరానికి సంబంధించి లయన్స్‌క్లబ్ రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన మునిపల్లి మండలంలో మల్లిఖార్జునపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న చంద్రమౌళిని బుధవారం హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో లయన్స్‌క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ వారు ఘనంగా సన్మానించినట్లు లయన్స్‌క్లబ్ జిల్లా చైర్‌పర్సన్ సీత తెలియజేశారు. లయన్స్ గందాని, శ్రీనివాస్, లయన్ రామకృష్ణారెడ్డి, లయన్ లక్ష్మి, లయన్ నగేష్, లయన్ సీత, లయన్ సుజాత, లయన్ నరసింహరాజు, లయన్ ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

### జోగిపేటలో..



వెంకటేశంను సన్మానిస్తున్న దృశ్యం

**జోగిపేట, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైన జోగిపేటకు చెందిన ఆకుల వెంకటేశంను మిత్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారంనాడు ఘణంగా సన్మానించారు. జోగిపేటలోని వాసవి కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనను శాలువా, పూల దండలతో సన్మానించారు. సంగారెడ్డి తార డిగ్రీ కళావాలో అర్ధశాస్త్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్న జోగిపేట నివాసి ఆకుల వెంకటేశంకు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు రావటం చాలా సంతోషకరమని మిత్ర అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ముున్ముందు మరిన్ని గొప్ప అవార్డులు సాధించాలని వారు అభిలషించారు. ఈ కార్యక్రమంలో ఆయనకు జ్ఞాపికను అందచేశారు. మిత్ర అసోసియేషన్ సభ్యులు హెచ్. రామాగౌడ్, అల్లె మహావీర్, గజ్వాడ రాజు గుప్త, సార శ్రీధర్, ప్రభాకర్, ముత్యాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పెన్షన్ ధృవపత్రాల పంపిణీ

**అల్లాదుర్గం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం 57 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి నూతన ఆసరా పెన్షన్ విధానాన్ని అమలు పరుస్తుందని, అందులో భాగంగానే అల్లాదుర్గం మండలం అప్పజిపల్లి గ్రామంలో బుధవారం నాడు అర్హులైన లబ్ధిదారులకు నూతన ఆసరా పెన్షన్ ధృవపత్రాలను మండల ఎంపీపీ అనిల్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. మాజీ ఎంపీటీసీ, టీఆర్ఎస్ మండల ప్రధాన కార్య దర్శి రామాగౌడ్, అల్లాదుర్గం సర్పంచ్ అంజి యాదవ్, ఉప సర్పంచ్ కొబ్బరి రాజు, నాయకులు గందలి రవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఈ నెల 16 తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలు

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్**



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శరత్, జిల్లా ఎస్పీ రమణ కుమార్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి

**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ లతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. సెప్టెంబర్ 16 నుండి 18 వరకు నిర్వహించు తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలు వైభవోపేతంగా నిర్వహించి విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి రాష్ట్ర ఉన్నత అధికారులతో కలిసి జాతీయ సమైక్యత వజ్రోత్సవ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ లతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సోమేశ్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 16 నుండి 18 వరకు మూడు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను నిర్వహించుటకు ప్రభుత్వ నిర్ణయించిందని, అట్టి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ నెల 16న రాష్ట్ర వ్యాప్తంగా 119 శాసనసభ, నియోజకవర్గ కేంద్రాలలో 15 వేల మందితో భారీ ర్యాలీ నిర్వహించాలని, మంత్రులు, శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు, పోలీస్, రెవెన్యూ, జిల్లా అధికారులు, ప్రజలు ఇందులో భాగస్వాములు అయ్యే విధంగా రూట్ మ్యాప్ తయారు చేసుకొని ర్యాలీని నిర్వహించాలని తెలిపారు. సెప్టెంబర్ 17న జిల్లా కేంద్రాలలో ముఖ్య అతిథులచే జాతీయ పతాకవిష్కరణ ఉంటుందన్నారు. సెప్టెంబర్ 18న జిల్లా కేంద్రాల్లో స్వాతంత్ర సమరయోధులు, రచయితలు, కవులు, ప్రముఖ కళాకారులను గుర్తించి సన్మానించాలని, ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్, ఎస్పీ రమణ కుమార్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిఆర్‌డిఓ శ్రీనివాసరావు, డిపిఓ సురేష్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



జోగిపేట ప్రభుత్వాసుపత్రిలో ఇన్‌పేషెంట్లతో మాట్లాడుతున్న అజయ్‌కుమార్

## ప్రభుత్వాసుపత్రిని తనిఖీ చేసిన అజయ్‌కుమార్

**జోగిపేట, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** తెలంగాణ వైద్యవిధాన పరిషత్ కమీషనర్ డాక్టర్ అజయ్‌కుమార్ బుధవారంనాడు సాయంత్రం జోగిపేట ప్రభుత్వాసుపత్రిని ఆకస్మికంగా తనికీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్నివార్డులను ఆయన పరిశీలించారు. డెలివరీ వార్డుల్లోని పేషెంట్లతో మాట్లాడి ఇక్కడి సౌకర్యాలు ఎలా ఉన్నాయి, ఏమైనా డబ్బులు తీసుకుంటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఇన్‌పేషెంట్ వార్డులోని పేషెంట్లతో కూడా ఆయన పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. కాగా ఆసుపత్రిలో సరైన తాగునీరు లభించటంలేదని తెలపటంతో ప్యూరిఫై వాటర్ అందచేయాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వాసుపత్రులను పరిశీలించి, అందులో ఉన్న లోటుపాట్లను సరిదిద్దటంతోపాటు, అవసరమైన సౌకర్యాలు, ఎక్విప్‌మెంట్, డాక్టర్ల కొరతను తీర్చటంకోసమే ఈ తనిఖీ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు ముప్పై జిల్లాలో పర్యటించామని, ఇంకో మూడు జిల్లాల్లో పర్యటించాల్సి ఉందన్నారు. తనిఖీ పూర్తయిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వాసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తీసుకోవలసిన చర్యలపై సమగ్ర నివేదికను రూపొందించి ప్రభుత్వానికి అందచేస్తామని ఆయన తెలిపారు. ఇకపోతే ప్రభుత్వాసుపత్రిలో పనిచేసే డాక్టర్లు ఎవరైనా డ్యూటీ సమయంలో ప్రైవేటు క్లినిక్‌లలో పనిచేస్తేమాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. డాక్టర్లు సమయపాలన పాటించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయనవెంబడి డిసిహెచ్‌వో సంగారెడ్డి, జోగిపేట ప్రభుత్వాసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రమేశ్, డాక్టర్ వీణ తదితరులు ఉన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలి

**చైల్డ్ లైన్ కౌన్సిలర్ ప్రశాంతి**

**సదాశివపేట, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** సంగారెడ్డి మెడ్వాన్ స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజెషన్ వారు నిర్వహించిన కార్యక్రమానికి ఎంపిడివో పూజ అనుమతి తీసుకుని ఎంపిడివో కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం పట్టణంతో పాటు ఆయా మండలాల్లోని గ్రామాల నుండి వచ్చినటువంటి పంచాయతీ సెక్రటరీలు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చైల్డ్ హెల్ప్ లైన్ 1098గురించి తెలియజేశారు. 0నుండి 18సంవత్సరాల లోపు పిల్లలకు ఎలాంటి సమస్యలు ఉన్న చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నంబర్ 1098కు ఫోన్ చేసి సమాచారం అందజయాల న్నారు. 1098నంబర్ ఏ సమయంలోనైనా కాల్ చేసి సమాచారం అందజేయవచ్చన్నారు. పిల్లలు ఆచరణలో ఉన్నారని తెలిస్తే ఒకవేళ గ్రామాలలో బాల్య వివాహాలు జరుగుతున్నాయని తెలిసినా ఈ నంబర్‌కు కాల్ చేసి సమాచారం అందజేయాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో బాల్య వివాహాలు జరుగుతున్నాయి కాబట్టి పంచాయతీ సెక్రటరీలు వాళ్ళు గ్రామ సభను ఏర్పాటు చేసినప్పుడు గ్రామంలోని ప్రజలకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలని ఒకవేళ 18సంవత్సరాలు నిండకముందు బాల్య వివాహం జరిపించినట్లైతే ఒక లక్ష జరిమానా, మూడు సంవత్సరాల జైలు శిక్ష ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో సదాశివపేట ఎంపిడివో పూజ, నారాయణ, గీతాదేవి, చైల్డ్ లైన్ కౌన్సిలర్ ప్రశాంతి, టీమ్ సభ్యులు నవీన్‌కుమార్, పట్టణ, గ్రామాల నుండి వచ్చన పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరునికి ఘనంగా పూజలు

**సదాశివపేట, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** పట్టణంలోని నాగేశ్వరనగర్ కాలనీలోని యువసేన అధ్వర్యంలో బుధవారం బాల గణపతి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిటిఆర్ డెవలపర్స్ అధినేత తుల్జారాం పాల్గొని గణపతి పూజను చేశారు. మల్లేశం, ఆంజనేయులుగౌడ్, అరుణ్‌ముదిరాజ్, అనిల్‌ముదిరాజ్, ప్రశాంత్‌గౌడ్, సంతోష్‌గౌడ్, అఖర్ యూజర్, సాగర్ తేజగౌడ్, సాయిగౌడ్, అరుణ్‌గౌడ్, గిరీష్, అకాష్, చంద్రకాంత్, విజయప్రకాష్, నితిష్, వరుణ్, సాయికుమార్, రాహుల్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సంగారెడ్డి మున్సిపాలిటీలో..

**సంగారెడ్డి మున్సిపాలిటీ, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** పోతిరెడ్డిపల్లి 11 వార్డులో శ్రీ సిద్ధి వినాయక యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం నాడు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి హాజరైన ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి నాయకులు ఈ సందర్భంగా శ్రీ సిద్ధి వినాయక యువజన సంఘం నిర్వాహకులు సాయి బృందం, ఫోరమ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి శ్రీధర్ మహేంద్ర, అమిదిపురం మహేష్ కుమార్ లకు శాలువాలతో సత్కరించారు. ఇట్టి కార్యక్రమంలో ఫోరమ్ సహా కార్యదర్శి శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు సాయివరాల, మెదర మహేంద్ర సంఘం జిల్లా నాయకులు అయ్యప్పస్వామి, భక్తులు తొకల శ్రీకాంత్, గ్రామ పెద్దలు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## వేగవంతంగా పనులు పూర్తి చేయాలి

**-అధికారులకు డిపిఓ సురేష్ మోహన్ సూచన**

**న్యాల్‌కల్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిపిఓ సురేష్‌మోహన్ అధికారులకు సూచించారు. బుధవారం మండలంలోని మిర్జాపూర్(బి), రేజింతల్ గ్రామాలను డిఎల్‌పిఓ రాఘవరావుతో కలిసి డిపిఓ పర్యటించారు. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ రేజింతల్ గ్రామ శివారులోని స్వయంభూవు శ్రీ సిద్ధివినాయక ఆలయంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తయ్యేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిఓ నాగభూషణం ఉన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**-పెన్షన్ పత్రాల పంపిణీలో ఎమ్మెల్యే**

**జహీరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** ప్రజల సంక్షేమమే లక్ష్యంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని అల్గోల్, బూచినెల్లి, చిరాగ్‌పల్లి గ్రామాల్లో పెన్షన్ మంజూరు పత్రాలను లబ్దిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేస్తున్న మంచి పనులను వివరించారు. అర్హులైన వారికి పెన్షన్‌లు మంజూరు కాకుంటే మరో మారు వారికి పెన్షన్‌లు అందేలా చేస్తామని ముఖ్యమంత్రి హామి చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి, ఆత్మకమిటి చైర్మన్ పెంటారెడ్డి, ఎంపిడిఓ సుమతి, ఆయా గ్రామాల సర్పంచులు జ్యోతి మోహన్, బారతమ్మ, నరసింహారెడ్డి, టిఆర్ఎస్ నాయకులు ఎండి తన్వీర్, కాంగ్రెస్ నాయకులు కండెం నర్సింలు, విష్ణువర్ధన్‌రెడ్డి, నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని కృపతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**-బిజెపి పార్టీ జిల్లా నాయకులు శివరాజ్‌పాటిల్, సారా కృష్ణ**

**సదాశివపేట, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** సదాశివపేట మండలంలోని మద్దికుంట గ్రామంలో హనుమాన్ యూత్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి బిజెపి పార్టీ జిల్లా నాయకులు శివరాజ్‌పాటిల్, జిల్లా కార్యదర్శి సారా కృష్ణలు హాజరై విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రతి శుభకార్యంలోనే మొదట కొలిచేది విఘ్నేశ్వరుడేనని, ఆ విఘ్నేశ్వరుని కృపతో గ్రామ ప్రజలు అందరు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి గీత సెల్ జిల్లా కన్వీనర్ కృష్ణగౌడ్, ఒబిసి మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు విజయ్‌కుమార్, బిజెవైఎం మండల అధ్యక్షులు అంజి యాదవ్, శ్రీనివాస్, మద్దికుంట మాజీ సర్పంచ్ రామ్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, రామ్‌రెడ్డి, రమేష్, వార్డు సభ్యులు హరిచంద్రరెడ్డి, యాదయ్య, తుల్జారెడ్డి, నాగరాజ్, అఖిల్, శివాజీ, క్రాంతికుమార్, శివకుమార్, సాయికుమార్, అనిల్, హనుమందిర్ కమిటి సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులచే పూజలందుకుంటున్న గణనాథుడు

**సదాశివపేట, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** ఏ శుభకార్యము చేయతలపెట్టిన మొదట వినాయకుడికి పూజిస్తారు. వినాయకచవితికి పిల్లలు, పెద్దలందరూ కలిసి వివిధ ఆకృతులలో ఉన్న గణనాథులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాలలో ఉంచి 9 రోజుల పాటు పూజలు చేస్తారు. తరువాత వాయిద్యాలు, డప్పుచప్పులు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ఆటలు ఆడుతూ, భజనలు చేస్తూ ఊరిగింపుగా వెళ్ళి చెరువులోగాని, బావిలో కాని వినాయకుడిని నిమజ్జనం చేస్తారు. సదాశివపేట లోని శివశక్తి యూత్ అసోసియేషన్ వారు గణనాథునికి బీజేపీ నాయుడు రాజేశ్వర్ రావు దేశ్‌పాండే, కౌన్సిలర్ వోదెల మాణిక్ రావు తోపాటు భక్తులందరూ కలిసి ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదిపరి తీర్థప్రసాద వితరణ గావించారు.

## సంక్షేమ పథకాలన్నీ పేదవర్గాల అభ్యున్నతికే..

**అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్**

**జోగిపేట, సెప్టెంబర్07, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలన్నీకూడా పేదవర్గాల అభ్యున్నతికోసమేనని, ముఖ్యమంత్రి తీసుకువచ్చే సరికొత్త పథకాలన్నీకూడా పేద, బడుగు వర్గాల బాగుకోసమేనని అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్ అన్నారు. బుధవారంనాడు మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటుచేసిన నూతన పింఛన్ల ధృవపత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అండాలేని వారు కూడా మనోధైర్యంతో బ్రతకాలనే ఒక ధృఢనిశ్చయంతోనే కేసిఆర్ ఈ ఆసరా పథకాన్ని అమలు చేస్తున్నారని, కరోనా కారణంగా రెండు సంవత్సరాలు ఆలస్యంగా కొత్త పింఛన్లకు అందచేయాల్సి వస్తుందని పేర్కొన్నారు. మండంలోని మన్‌సాన్‌పల్లి, రోళ్లపాడు, చింతకుంట, పోసానిపేట, సాయిబాన్‌పేట, చందంపేట, అల్మాయిపేట, సంగుపేట, పోతిరెడ్డిపల్లి, కొండారెడ్డి పల్లిలతో కొత్తగా మంజూరైన పింఛన్ ధృవపత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలయ్య, ఎంపిడిఓ సత్యనారాయణ, ఆయా గ్రామాల సర్పంచులు, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆసరా పెన్షన్లు నిలిపివేసిన బ్యాంకు అధికారులపై చర్యలు తీసుకోవాలి

**సిఐటియు అందోలు మండల కార్యదర్శి విద్యాసాగర్**

**జోగిపేట, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** క్రాప్‌లోన్ రెన్యూవల్‌కోసం పలువురి ఆసరా పెన్షన్లు నిలిపివేసిన జోగిపేట ఎపిజివిబి బ్యాంకు అధికారులపై చర్యలు తీసుకోవాలని అందోలు మండల సిఐటియు కార్యదర్శి విద్యాసాగర్ డిమాండ్ చేశారు. బుధవారం నాడు జోగిపేటలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఆరు నెలలుగా కొంతమంది పెన్షన్ లబ్దిదారులకు అకౌంట్లు హోల్డ్ చేసి పెన్షన్లు చెల్లించటంలేదని, పెన్షన్ చెల్లించాలని కోరితే క్రాప్‌లోన్ రెన్యూవల్ చేసుకోవాలని ఒత్తిడి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఆసరా పెన్షన్లకు ఎలాంటి బ్యాంకు లోన్లతో సంబంధం పెట్టకూడదని ఉన్నతాధికారులు సూచిస్తున్నాకూడా ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోవటం విచారకరమని ఆయన అన్నారు. ఈ విషయమై బ్యాంకు అధికారులను సంప్రదించి క్రాప్‌లోన్లతో సంబంధంలేకుండా ఆపిన పెన్షన్లను లబ్దిదారులకు చెల్లించాలని కోరినప్పటికీ వారుమాత్రం క్రాప్‌లోన్ రెన్యూవల్ చేసుకోవాలని సూచిస్తున్నారని తెలిపారు. గత ఆరు నెలలుగా ఆసరా పెన్షన్లు ఆగిన లబ్దిదారులు బ్యాంకు చుట్టూ తిరుగుతున్నా బ్యాంకు అధికారులుమానరతం కనికరం చటంలేదని ఆయన ఆరోపించారు. తక్షణమే ఉన్నతాధికారులు ఈ విషయంలో జోక్యం చేసుకుని లోన్లకోసం ఆపిన ఆసరా పెన్షన్లు వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆయన మాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు భూషణం, సురేస్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

**గుమ్మడిదల, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** నిరుపేదలపాలిట ముఖ్యమంత్రి సహాయనిధి వరప్రదాయనిగా నిలుస్తోందని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. గుమ్మడిదల మండలం దోమడుగు గ్రామానికి చెందిన అనిత గత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతోంది. మెరుగైన వైద్యం కోసం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం సీఎంఆర్ఎఫ్ ద్వారా రెండున్నర లక్షల రూపాయల ఎల్‌ఓసి మంజూరు అయ్యింది. ఈ మేరకు అనిత కుంటుబ సభ్యులకు మంగళవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ఎల్‌ఓసి అనుమతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తున్నామని తెలిపారు. కులం, మతం, రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింప చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ కుమార్ గౌడ్, దోమడుగు గ్రామ సర్పంచ్ రాజశేఖర్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ హుస్సేన్, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కలలు కందాం-సాకారం చేసుకుందాం

**-గీతం విద్యార్థులకు ఐఎంఎఫ్ఎస్ సీఈవో**

**పటాన్‌చెరువు, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు కలలు కనాలని, వాటిని సాకారం చేసుకునేందుకు లక్ష్యాలను నిర్ధేశించుకుని ప్రణాళిక బద్దంగా కృషి చేయాలని ఐఎంఎఫ్ఎస్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈవో)ఏపి సింగ్ అన్నారు. బుధవారం గీతం విశ్వవిద్యాలయంలోని బీటెక్ బీబీఏ, బీఎస్సీ, బీఫార్మసీ విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా కేపి సింగ్ విదేశీ విద్యతో తనకున్న అనుభవాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. వీసా ఇంటర్వ్యూ విధానంకు సంబంధించి కొన్ని చిట్కాలను విద్యార్థులకు వివరించారు. డిగ్రీ నుంచే విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్ధేసించుకోవాలన్నారు. ఉన్నత స్థాయి ఉద్యోగాలు ప్రపంచ వ్యాప్తంగా ఖాళీగా ఉన్నాయన్నారు. డిసెంబరు 2021 నాటికి అమెరికాలో 11 మిలియన్లకు పైగా, ఐరోపాలో ఒక మిలియన్, ఆస్ట్రేలియా-న్యూజిలాండ్‌లో 5లక్షల ఉద్యోగాలు భర్తీ కాకుండా అభ్యర్థుల కోసం ఎదురు చూస్తున్నాయన్నారు. ప్రతి విద్యార్థి తాను అందుకున్న కోర్సుకు అనువైన దేశం, ఏ విశ్వవిద్యాలయంలో అందుబాటులో ఉన్నాయో తెలుసుకుని వాటిని సాధించుకునేందుకు కృషి చేయాలన్నారు. అంతకు ముందు గీతం లెర్నింగ్ అండ్ డెవలప్‌మెంట్ అధికారి వేణుగోపాల్ అతిథిని స్వాగతం పలుకగా శిక్షణాధికారి బిసం తోష్‌కుమార్ వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్‌ఆర్ వర్మ, జీసీజీసీ డైరెక్టర్ డాక్టర్ వేణుకుమార్‌నాథి, ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీఎస్ కుమార్, ఆర్కిటెక్చర్ డైరెక్టర్ ప్రొఫెసర్ సునీల్‌కుమార్, ఐఎంఎఫ్ఎస్ డైరెక్టర్ అజయ్‌కుమార్ వేములపల్లి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న హన్మంత్‌రావు

## గురుకుల పాఠశాల సందర్శన

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైద్రాబాద్ వారి ఉత్తర్వుల ప్రకారం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్ శశిదర్‌రెడ్డి సూచనల మేరకు బుధవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జె హన్మంత్‌రావు మహాత్మాజ్యోతి బాపులే బిసి వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాలను సందర్శించారు. పాఠశాల పరిసరాలను, తరగతి, వంట గదులను పరిశీలించి విద్యార్థులతో పలు విషయాలపై ఆరా తీశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రతి ఒక్కరు తమ వంతు చర్యలు తీసుకోవాలని విద్యార్థులకు, సిబ్బందికి సూచించారు. పాఠశాల స్థితిగతులపై ప్రిన్సిపాల్‌ను అడగితెలుసుకున్నారు. సమస్యలుంటే వివరించాలని, వాటి పరిష్కారానికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోతామన్నారు.

## మిర్జాపూర్ పీజి కళాశాల పరిశీలన

**న్యాల్‌కల్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** మండలంలోని మిర్జాపూర్ (బి) గ్రామంలోని షుగర్ టెక్నాలజీ పీజి కళాశాలలను బుధవారం మిర్జాపూర్(బి) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టరు, సిబ్బంది పరిశీలించారు. వైద్యాదికారుల ఆదేశాల మేరకు గ్రామంలోని కళాశాలలను సందర్శించి పరిసరాలను పరిశీలించారు. కళాశాలలని వసతి గృహాన్ని, వంట గదులను, విద్యార్థులు బస చేసే గదులను పరిశీలించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల అడగితెలుసుకున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ద వహించాలని ఆస్పత్రి డాక్టర్ నరేందర్, సూపర్‌వైజర్ శామలలు విద్యార్థులకు సూచించారు. కళాశాల విద్యార్థుల పట్ల కళాశాల ప్రిన్సిపాల్ శివకుమార్‌తో చర్చించారు. కళాశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండటం పట్ల డాక్టర్ నరేందర్ సంతృప్తి వ్యక్తం చేశారు.

## సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**హద్నూర్ కళాశాల విద్యార్థులతో ఎస్ఐ**

**న్యాల్‌కల్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని హద్నూర్ ఎస్ఐ వినయ్‌కుమార్ సూచించారు. బుధవారం మండలంలోని హద్నూర్ గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎస్ఐ మాట్లాడుతూ సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 ట్రోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేయాలన్నారు. లోన్ యాప్‌ను ఎవరూ డౌన్‌లోడ్ చేసుకోవద్దని సూచించారు. అపరిచిత వ్యక్తుల ఫోన్‌లకు, మెస్సేజ్‌లకు స్పందించవద్దన్నారు. ఆన్‌లైన్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఫోన్‌లకు మెస్సేజ్‌లు వస్తుంటాయని, మెస్సేజ్‌లకు స్పందించకూడదని, డబ్బులు పంపితే అంతే సంగతులన్నారు. ఫోన్‌లలో ఎట్టి పరిస్థితిలోనూ తమ బ్యాంక్ వివరాలను తెలుపకూడదన్నారు. సోషల్ మీడియా, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో అపరిచిత వ్యక్తుల రిక్వెస్ట్‌లను యాక్‌సెప్ట్ చేయవద్దని హితువు పలికారు.

## మంజీరనది ప్రవాహంలో చిక్కుకున్న గొర్ల కాపరులు

**కొల్చారం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** ఇద్దురు గొర్ల కాపరులు మంజీరనది ప్రవాహంలో చిక్కుకుపోయారు. మండల కేంద్రమైన కొల్చారంకు చెందిన ఎల్లాపురం ఆశయ్య, పోతా న్‌శెట్టిపల్లికి చెందిన చాకలి దుర్గయ్యలు మంగళవారం రోజు వారిగా వారు గొర్లు, మేకలు మెపేందుకు మండల పరిధిలోని పోతాన్‌శెట్టిపల్లి గ్రామశివారులోని హనుమాన్ బండల్ సమీ పంలోని కురువగడ్డకు వెళ్లారు. సింగూరు ప్రాజెక్టునుండి నీరు వదలడంతో మంజీరనది ప్రవాహం రావడంతో వారు అక్కడే చిక్కుకొని తిరిగి వడ్డుకు, ఇంటికి రాలేకపోయారు. విషయం తెలుసుకున్న మెదక్ డీఎస్పీ సైదులు, తాహసిల్దార్ చంద్రశేఖర్, రెవెన్యూ ఇన్స్‌క్టర్ శ్రీహరిలు ఘటన స్థలానికి చేరుకొని అవతలి వడ్డున చిక్కుకున్న వారికి ఆహర పొట్లలను, నీళ్ల బాటిళ్లను విసిరి అందజేశారు.

## హనుమాన్ యూత్ ఆధర్వర్యంలో అన్నదానం

**అల్లాదుర్గం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** మండల కేంద్రంమైన అల్లాదుర్గం పట్టణంలో హనుమాన్ దేవాలయం వద్ద హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడి మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ మందిరం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. రోజుకో కార్యక్రమం చొప్పున మండపం వద్ద హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతన్నారు. ఈ వినాయకుడి వద్ద భక్తులు నిత్యం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. బుధవారం నాడు ఈ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడంతో స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో హాజరై అన్న ప్రసాద వితరణ గావించారు. కనకంటి భూమయ్య, సదానందం, ఈదునూరి సంతోష్ కుమార్, బి రాందాస్, కాల నరేష్, వేణుగోపాల్, మద్దురి గణేష్, బోయిని ఈశ్వర్, అవుసలి శివ, కాల వేణుగోపాల్, బత్తుల సురేష్, ఎం శివ, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రెచ్చిపోయిన దొంగలు

**నాలుగు ఇళ్లలో చోరీలు**

**రామచంద్రాపురం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం బీహెచ్ఈఎల్ పరిధిలోని విద్యుత్ నగర్ కాలనీలో బుధవారం దొండలు రెచ్చిపోయారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని విద్యుత్‌నగర్‌లో వరుసగా నాలుగు ఇండ్లలో చోరి జరిగింది. ఉదయాన్నే 3 గంటలకు ఇంటి నెంబర్ 3047, 3058, 3085,3234 లో దొంగలు వరుసగా చోరిలు చేశారు. దుండగులు ఇంటి తలుపులు విరగొట్టి లోపలికి ప్రవేశించి దోపిడి చేశారు. స్థానికులు రామచంద్రాపురం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సీసీ టీవి పుటేజ్ ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

### న్యూట్రిషన్ మాసంలో గుండెకు ఆరోగ్యం అందించే ఆహారానికి సమ్మతి తెలపండి

న్యూట్రిషన్ మాసంలో గుండెకు ఆరోగ్యం అందించే ఆహారానికి సమ్మతి తెలపాలని ఢిల్లీ మ్యాక్స్ హెల్త్ కేర్ డైటెటిక్స్ రీజనల్ హెడ్ రితికా సమదార్ తెలిపారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్‌ను పౌషికాహారం మాసం (న్యూటిషన్ మంత్) లేదంటే పోషన్ మహ్‌గా నిర్వహిస్తుంటారన్నారు. పౌష్టికాహార మాసోత్సవం జరపడానికి ప్రధాన కారణం పౌష్టికాహారం, శ్రేయస్సు సంపదపట్ల అవగాహనకల్పించడమన్నారు. ఓ గుప్పెడు బాదమలను ఒకరి రోజువారీ డైట్‌లో భాగం చేసుకోవడం చక్కటి ఆరంభమన్నారు. వీటితో విస్తృత శ్రేణిలో పోషకాలు ఉంటాయన్నారు. ఇది ఆరోగ్యవం తమైన స్నాకింగ్ అవకాశంగా నిలపడంతోపాటు ప్రజల గుండె ఆరోగ్యానికి తోడ్పడతాయన్నారు.